నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | డిసెంబర్ 24, 2023 | www.navatelangana.com

దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి 23 వినతులు



నవతెలంగాణ-వరంగల్

జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశాల మేరకు శనివారం దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణికి 23 వినతులు వచ్చాయి. ఈ ప్రత్యేక ప్రజావాణిలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారి శారద, డీఆర్‌డీఓ సంపత్ రావులు దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం దరఖాస్తులు 23 రాగా అందులో డీఆర్డీ ఓ-6, డీ ఎస్ ఓ-8, డీ డబ్ల్యూ ఓ-2, ఎంపీడీవో గీసుకొండ 1, కిలా వరంగల్ తాసిల్దార్-2,వరంగల్ తహసిల్దార్-1,సంగెం తహశీల్దార్-1, నర్సంపేట తహసిల్దార్-1, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్-1 వచ్చినట్లు శిశు సంక్షేమ శాఖ అధికారి శారద అన్నారు. ఈ గ్రీవెన్స్‌కు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యలతో దివ్యాంగులు దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తును సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె అన్నారు. ఈ ప్రజావాణిలో ఆయా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

భద్రకాళి అమ్మవారిని సందర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కెఆర్ నాగరాజు కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు దేవాలయ కార్య నిర్వహణాధికారి శేషభారతి, దేవాలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ఆదిశంకరులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో నాగరాజు దంపతులకు ప్రధానార్చకులు ఆద్వరంలో అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఆలయ పూజారులు పాల్గొన్నారు.

మంత్రి కొండా సురేఖను కలిసిన సీపీ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం హన్మకొండలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో మంత్రికి పూల మొక్క అందించి పోలీసు కమిషనర్ శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంత్రి సురేఖను మర్యాదపూర్వ కంగా కలిసి పూలమొక్కనందించి పుష్పగుచ్ఛమందించి శుభాకాంక్షలు తెలిపారు.

వివాహానికి ముందే చెక్కులు అందేలా కృషి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-గీసుకొండ

పెళ్లి తర్వాత చెక్కులు వస్తే లబ్ధిదారులకు ఎటువంటి లాభం చేకూరడం లేదని, చెక్కులను పెళ్లికి ముందే లబ్ధిదారులకు అందేలా సీఎం దృష్టికి తీసుకు వెళ్లి కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోనాయిమాకులలో గల రైతు వేదిక భవనంలో 73 మంది లబ్దదారులకు కళ్యాణలక్ష్మి కొమ్మల గ్రామంలో గల బాప్టిస్ట్ చర్చిలో క్రిస్టియన్ మైనార్టీలకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు 100 రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు, కులకుప్పగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సరిదిద్ది తెలంగాణను దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగామలిచే బాధ్యతను సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. రూ.70 వేల కోట్ల అప్పుల తెలంగాణ రాష్ట్రాన్ని ఈరోజు ఏడు లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత టిఆర్ఎస్ పార్టీకిదక్కుతుందని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో మండ ల పార్టీ యూత్ అధ్యక్షులు ఆకుల రుద్ర ప్రసాద్, శ్రీకాంత్, కూరాకుల భారతి, పీసాల రాజేశ్వరరావు, వజ్రరాజు, రహీం,తిరుపతి, భాష, క్రాం తి, దాడి శివ, తహశీల్దార్ రియాయుద్దీన్, వీరేశం, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో జిల్లా పశుగణాభివద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించినారు. ఈ శిబిరంను స్థానిక ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ మొగిలి రమా కేశవరెడ్డి, హాజరై ప్రారంభించారు, స్థానికపశువైద్యాధికారి డాక్టర్ జాటోత్ మంజీలాల్, పివిసి చెన్నారావుపేట హాజరై కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా కేవలం ఆడదూడలు మాత్రమే పుట్టే వీర్యం అందుబాటులో ఉందన్నారు. దీనిని రైతు సోదరులు వినియోగించుకోవాలని సూచించారు. శిబిరంనకు మొత్తం 46 పశువులకువైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ జహంగీర్, ఇంటాస్ కంపెనీ ప్రతినిధి లవన్ కుమార్, జేవివో శ్రావణ్, గోపాలమిత్రులు, ఎ.రమేష్ , కే.ప్రసాద్, బి.మధుకర్, యాకూబ్, మండల రవి, తిరుపతి రెడ్డి, అశోక్, పాల్గొని విజయవంతం చేశారు.

విజ్ఞాన భారతిలో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో శనివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకలలో భాగంగా క్రిస్మస్ ట్రీ తో పాటు పశువుల పాకను ఏర్పాటు చేసామని, చిన్నారులంతా శాంతా క్లాస్ మేరీ మాత వేషాధనలతో అలరించినట్లు తెలిపారు. విద్యార్థులంతా సోదరా భావంతో అన్ని పండుగలను గౌరవించాలని ఉద్దేశంతో తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనంతరం కేక్ కట్ చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య జ్యోతి పాఠశాలలో మినీ క్రిస్మస్ వేడుకలు



నల్లబెల్లి : మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మినీ క్రిస్టమస్ వేడుకలను శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ మేరీ ఉషారాణి, కరస్పాండెంట్ మరియాదాసు కేక్‌కట్ చేసి ఏసుక్రీస్తు జన్మదిన వేడుకను నిర్వహించి ఏసుక్రీస్తుని నిర్వహించి విద్యార్థులకు కేకు పంపిణీ చేశారు. అనంతరం ఏసుక్రీస్తు జననం విధానాన్ని నాటక రూపంలో విద్యార్థులు ప్రదర్శించారు. పలువురు విద్యార్థులు నత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, సాంబమూర్తి, రాజేందర్, రాజు, లక్ష్మణ్, రమ, జీవన తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత మేడారం జాతరే లక్ష్యం

- కమిషన్‌ల కోసం చేసిన పనులపై విచారణ
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మేడారం జాతరను ప్లాస్టిక్ రహిత జాతరగా నిర్వహిస్తామని రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం హన్మకొండకు తొలిసారి వచ్చిన సందర్భంగా హన్మకొండ ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంత్రిని అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేఖ మీడియాతో మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని సైతం ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చి దిద్దుతామని, వరంగల్ నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మేడారం జాతరను అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహిస్తామన్నారు. త్వరలోనే మేడారంకు వెళ్లి పనులపై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జాతర పనులపై సమీక్ష నిర్వహించి అవసరమైతే అధికంగా నిధులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చే స్తూనే వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తామ న్నారు. వరంగల్ సెంట్రల్ జైలును కూలగొట్టి 24 అంతస్తుల ఆసుపత్రి నిర్మాణాన్ని కమిషన్‌ల కోసమే చేపట్టారని, ఇటువంటి పనులపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అర్చకులు, ఫాదర్‌లు, ఇమామ్‌లకు త్వరలో గౌరవ వేతనాల పెంపు

వరంగల్ : అర్చకులు, ఫాదర్‌లు ఇమామ్ లకు త్వరలో గౌరవ వేతనాలు పెంచనున్నట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా పరిధి లో ప్రభుత్వపరం గా అధికారికంగా అబ్బాస్‌ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ప్రీ క్రిస్మస్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి, దుస్తులు పంపిణీ చేసి ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లా డుతూ నియోజక వర్గ ప్రజలఆశీస్సులతో మంత్రిని కావడం జరిగిందని, మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అధికారికంగా నియోజకవర్గంలో చేపట్టిన కార్యక్రమంలో తొలి సమావేశం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని, క్రిస్మస్ పండగ సందర్భంగా ముందస్తుగా వేడుకల నిర్వహణకు ప్రత్యేక కమిటీ నీ ఏర్పాటు చేసుకొని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నామీద విశ్వాసం ఉంచి మంత్రిగా నాకు అవకాశం ఇచ్చారని, తనకు కేటాయించిన శాఖలకు వన్నె తెస్తానని, ఢిల్లీ కి రాజైన తల్లి కి కొడుకే అన్నట్లుగా తన తొలిప్రాధాన్యత నియోజక వర్గ అభివృద్ధికేనని,గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న తరుణంలో క్రిస్టియన్‌కాలనీలో అభివృద్ధి పనులు నిర్వహిం చడం జరిగిందని, ఆలయాలు,మసీదులు, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్లకు సుమారు రూ.400 కోట్ల తో అనేక అభివృద్ధి పనులు చేపట్టి వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేశామని, కలెక్టర్, కమీషనర్‌ల సహకారంతో తూర్పు నియోజక వర్గాన్ని ముందుకు తీసుకెళతానన్నారు. ఫాదర్ లు,



అర్చకులు,ఇమామ్‌లకు రూ.12వేలు అందించేలా త్వరలో నిర్ణ యం తీసు కుంటామని తెలిపారు. వరంగల్ (తూర్పు)నియోజక వర్గం లో మైనార్టీలు మధ్య ముందస్తు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఫాదర్లు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రితో పాటు పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య క్రిస్టమస్ పండగసందర్భంగా ప్రజలకు ముందస్తు గా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశా రు.

ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గుండేటి నరేం దర్, పోశాల పద్మ, పల్లం పద్మ మరుపల్ల రవి, గుం డు చందన తో పాటు వేడుకల నోడల్ అధికారి కష్టారెడ్డి,వివిధ చర్చిలకు చెందిన ఫాదర్ లు తదితరులు పాల్గొన్నారు.

కోవిడ్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్ఓ బీ.సాంబశివరావు



నవతెలంగాణ-మట్టెవాడ

కోవిడ్ కేసులు వివిధప్రాంతాలలో నమోదువుతున్న దృష్ట్యా ప్రజలు ఆందోళన చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.సాంబశివరావు తెలిపారు. డీఎంహెచ్ఓ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య కార్యదర్శి, కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు జిల్లావైద్యాధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు ప్రోగ్రాం అధికారులతో కోవిడ్‌ని యంత్రణపై సమీక్షా సమావేశం నిర్వహించి ఆరోగ్య సిబ్బందితో కరోనా వైరస్ పట్ల ప్రజలకు అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో ఈ రోజు వరకు పాజిటివ్ కేసులు నమోదు కాలేదని జిల్లా వ్యాప్తంగా కోవిడ్ కేసులు ఎక్కువగా నమోదైతే తట్టుకునేలా మాక్‌డ్రిల్ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. కోవిడ్ లక్షణాలైన జలుబు,జ్వరం,ఆయాసం ఉన్న అనుమానితులు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి పరీక్ష చేయించుకోవచ్చని అవసర మైన మందులు, పరీక్ష కిట్‌లు అన్నిఆరోగ్య కేంద్రాల్లో అందు బాటులో ఉన్నాయని అన్నారు.

ఆర్‌టిపి సిఆర్ పరీక్షలు హనుమ కొండ పబ్లిక్ గార్డెన్‌వద్ద గల మున్సిపల్ గెస్ట్ హౌస్ నందు అందుబాటులో ఉందని, కోవిడ్ లక్షణాలుఉంటే ప్రజలు ముందస్తుగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కోవిడ్ పట్ల జిల్లా కలెక్టర్ సమాయనుకూలంగా ఇస్తున్న సూచనలను పాటిస్తూ సిబ్బందికి తగిన సూచనలు అందచేయడం జరిగిందని ఆయన తెలిపారు. జన సమర్థమైన ప్రదేశాలలో వెళ్లకుండా ఉండటం మంచిదని ఒక వేళ అత్యవసరమైతే సరైన రీతిలో మాస్కు ధరించాలని, చేతులు తరచుగా శుభ్రం చేసుకోవాలన్నారు. పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్ల సమయంలో కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అనవసర ప్రయాణాలు మానుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన కూరాకుల భారతి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర దేవాదాయ శాఖ, పర్యా వరణ శాఖల మంత్రిగా కొండా సురేఖ భాధ్యతలు చేపట్టినప్పటి తొలిసారి అడుగుపెట్టిన సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ మహిళా కన్వీనర్, అసిస్టెంట్ లేబర్‌కమీషనర్ కూరాకుల భారతి మంత్రి సురేఖను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.


గీతాంజలీ డీజీ స్కూల్‌లో 'రైతు దినోత్సవం'



నవతెలంగాణ-నర్సంపేట

విద్యార్థి దశలోనే రైతు గొప్పతనంపై అవగాహన పెంపొందిం చుకోవాలని గీతాంజలి డీజీ స్కూల్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అన్నారు. శనివారం పట్టణంలోని గీతాంజలి డీజీ హైస్కూల్‌లో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జయంతిన రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతును ప్రతిబింబించేలా పలు ప్రదర్శనలు ఆవిష్కరించారు.విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ దేశానికి అన్నం పెడుతున్న రైతు బాధలను విద్యా ర్థులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బతకడానికి అనేక వృ త్తులను చేపడుతామని రైతు మాత్రం అందరం బతకడానికి వ్యవసాయం చేస్తాడన్నారు.విద్యార్థులు రైతుగొప్పతనంపై తెల్సుకొన్నట్లయితేభవిష్యత్‌లో వ్యవసాయరంగం సంక్షోభం నుంచి గట్టెక్కనుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పలు ఆవిష్కరణలు చేసిన విద్యార్థులనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య, ప్రవీణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-నర్సంపేట

విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అల వర్చుకోవాలని పాఠశాల డైరెక్టర్ ఎస్‌డీ.జావెద్ అన్నారు. శనివా రం పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో స్వయం పాలన దినోత్సవం నిర్వ హించారు. విద్యార్థులు జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి, ప్రిన్సి పాల్, ఉపాధ్యాయులుగా, బోధనేతర సిబ్బందిగా వ్యవహరించారు.ఈ వేడుకల్లో జావెద్ మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా విద్యార్థులు పాత్ర పోషించి బోధనల పద్ధతులు, మెలువలను తెల్సుకోవడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతా యన్నా రు.పలు పాత్రలు పోషించి ప్రతిభకనపర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్‌డీ.జహంగీర్, అకాడమిక్ అడ్వజరీ నాజియా ఇక్బాల్, వైఎస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు





నవతెలంగాణ-వర్ధన్నపేట

మత సామరస్యానికి ప్రతీక కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ అన్నారు. క్రిస్టియన్ సోదరి సోదరమణులకు క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని మండలంలోని ఉప్పరపల్లి క్రాస్ ఐపిసిచర్చిలో శుక్రవారం ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కొత్త దుస్తులను అందించి, కేక్ కట్ చేసి, క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవ సోదర సోదరీమణులు క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వాన్ని అన్నారు. సర్వ మతాలక తీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. ఎలాం టి రాగద్వేషాలు లేకుండా ప్రజలు సోదరా భావంతో ముందుకు సాగాలన్నారు. ఏసుక్రీస్తు చూపిన ప్రేమ మార్గాన్ని ప్రజలించుకొని మతాల కతీతంగా జీవించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఫాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ ప్రభాకర్, ఎంపిపి అప్పారావు, జెడ్పీటీసీ బిక్షపతి, స్థానిక సర్పంచ్ బుజ్జి గుజ్జా సంపత్ రెడ్డి, వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, భూక్యా సరిత, వర్ధన్నపేట తహసిల్దార్ వర్ధన్నపేట తహసిల్దార్ పాణి, పాస్టరు జీవవక్షం, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, మాజీ జెడ్పీటీసి కమ్మగొని ప్రభాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మలపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలి

పర్వతగిరి : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతిఒక్కరూ పండుగను ఘనంగా జరుపుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అన్నారు. పర్వతగిరి మండలం లోని కొంకపాక గ్రామం లో శనివారం స్థానిక చర్చిలో దుస్తులు పంపిణీ చేసి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి జడ్పీటిసి బానోతు సింగ్ లాల్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్ రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీవో చక్రాల సంతోష్‌కుమార్, సర్పంచ్ వర్కాల రమేష్, ఉప సర్పంచ్ రంగు రంజిత్ కుమార్ గౌడ్, ఎంపిటిసి కరిమిల్ల మోహన్ రావు, చౌటపల్లి ఎంపిటిసి మట్టపెల్లి లావణ్య, మండల పాస్టర్స్ ఫెల్లోషిప్ కమిటి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆరో తరగతి విద్యార్థిని చితకబాదిన సీనియర్లు - అడ్రస్‌లేని వార్డెన్

నవతెలంగాణ-వర్ధన్నపేట

హాస్టల్ లో చోరీలకు పాల్పడుతున్నాడని అనుమానంతో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని సీనియర్ విద్యార్థులు చితకబాదడంతో బాధను తట్టుకోలేక విద్యార్థి హాస్టల్ నుంచి తప్పించుకొని పారిపోయిన సంఘటన వర్ధన్నపేట మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గహంలో చోటుచేసుకుంది. తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన సాహిత్ వర్ధన్నపేట ఎస్టి గిరిజన వసతి గహంలో ఉంటూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యనభ్యసిస్తున్నాడు. సాహిత్ ఉంటున్న వసతి గహంలో గత కొద్ది రోజులుగా విద్యార్థుల సభ్యులు ప్యాకెట్ మనీ దొంగిలించబడుతున్నాయి. అదే హాస్టల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్న సీనియర్ విద్యార్థులు సాహిత్‌పై అనుమానంతో మా సభ్యులు పాకెట్ మనీ నువ్వే దొంగలిస్తున్నావని అనుమానంతో నలుగురు ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులు తీవ్రంగా కొట్టారు. దెబ్బలను తట్టుకోలేని విద్యార్థి సాహిత్ సాయంత్రం ఆరు గంటల సమయంలో హాస్టల్లో ఉంటే నన్ను చంపేస్తారు అని తోటి విద్యార్థులతో గత మూడు రోజులుగా ఏడుస్తూ తన వేదను వెళ్ళబోసుకుంటున్నాడు. గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో విద్యార్థి సాహిత్ తన స్వగ్రామం అమ్మపురం వెళ్లేందుకు హాస్టల్ గోడను దూకి బయటికి వెళ్లాడు వర్ధన్నపేట బస్టాండ్ లో అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో ఒక పత్రిక ఏజెన్సీలో పనిచేస్తున్న వ్యక్తి గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు.

సమాచారం అందుకున్న పోలీసులు వెస్ట్ వెంటనే బస్టాండ్ చేరుకొని విద్యార్థిని అదుపులో తీసుకొని విచారించి వివరాలు తెలుసుకొని హాస్టల్ వార్డెన్ కు సమాచారం అందించారు. అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్ యూసుబ్ రాత్రి 11 గంటలకు సమయంలో హాస్టల్ వర్కర్స్ సమాచారం ఇవ్వడంతో హాస్టల్ వర్కర్స్ సీనియర్ విద్యార్థులను పోలీసులు పిలిపించుకొని సమాచారం సేకరించి విద్యార్థిని సాహిత్ ను వారి వెంట పంపించారు. విద్యార్థి ని హాస్టల్ కు తీసుకొని వచ్చిన వర్కర్లు సీనియర్ విద్యార్థులు విద్యార్థి స్నేహితులు ఒక రూమ్‌లో బంధించి శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో హాస్టల్ వార్డెన్ వసతి గృహానికి చేరుకొని వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి విద్యార్థి సాహిత్ ను అప్పగించారు.

స్థానికంగా ఉండని వార్డెన్.....

వర్ధన్నపేట గిరిజన బాలుర వసతి గహం లో సంరక్షకుడిగా విధులు నిర్వహిస్తున్న వార్డెన్ ఈసు బ్ స్థానికంగా ఉంటూ విద్యార్థుల యోగక్షేమాలు చూడాల్సిన వార్డెన్ బాధ్యతలను గాలికి వదిలేసి వరంగల్ నగరం నుండి రాకపోకలు కొనసాగిస్తూ విద్యార్థులను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు హాస్టల్లో ఉన్న సమయంలో తప్పనిసరిగా హాస్టల్లో ఉండవలసిన వార్డెన్ విద్యార్థులు స్కూలుకు వెళ్లాక వచ్చి స్కూల్ నుండి వచ్చే తిరుగు ప్రయాణం చేస్తుండడంతో హాస్టల్లో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. హాస్టల్ వర్కర్లు సీనియర్ విద్యార్థులు చెప్పే అంశాలనే పరిగణలోకి తీసుకొని హాస్టల్ వార్డెన్ వివరిస్తున్నాడు. దీంతో మైనర్ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వర్కర్ల పైనే వార్డెన్ భరోసా..

స్థానికంగా హాస్టల్లో ఉంటూ విద్యావ్యవస్థల యోగక్షేమాలు చూడాల్సిన హాస్టల్ వార్డెన్ తన బాధ్యతలను హాస్టల్ వర్కర్లకు వదిలేసి వస్తూపోతుండడంతో హాస్టల్ వర్కర్లు కొంతమంది సీనియర్ విద్యార్థులను చేతిలో పెట్టుకొని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు.

హాస్టల్ వార్డెన్ వివరణ ...

వర్ధన్నపేట గిరిజన బాలుర సంక్షేమ వసతి గహం వార్డెన్ ఈసబ్ ను వివరణ కోరగా ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థులను పెద్ద విద్యార్థులు కొట్టడం నిజమేనని హాస్టల్ వార్డెన్ ఈసూబ్ తెలిపారు.

హాస్టల్లో అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వస్తున్నాయని అడగగా నాకు షుగర్ ఉండడం వలన ఉదయం వచ్చి సాయంత్రం వెళ్తానని వార్డెన్ తెలిపారు.

ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-సుబేదారి



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం మినీ క్రిస్మస్ ఉత్సవాల కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్యబన్న ఐలయ్య కేక్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు మానవ సంక్షేమం కొరకు నిరంతరం పాటుపడినాడని, సత్యాన్వేషణకు క్రీస్తు బోధనలు సమాజానికి ఎంతో మార్గదర్శకంగా ఉంటాయన్నారు. అతడు తన జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఓర్చున్నాడని, తనలాంటి జీవితాన్ని సమాజం అనుభవించకూడదని అందరూ సుఖంగా సంతోషంగా ఉండాలని క్రీస్తు బోధనలు ప్రపంచానికి చాటి చెప్పాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, అధ్యాపకులు డాక్టర్ బిక్షపతి, డాక్టర్ పుల్ల శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ సత్యమ్మ, డాక్టర్ దాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ ఉషారాణి, బోధనేతర సిబ్బంది నాయకులు సుశీల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన సర్పంచ్ రవి

నవతెలంగాణ-శాయంపేట



హనుమకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్‌లో శనివారం తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయంగా జన్మనిచ్చిన శాయంపేట మండలం పై ప్రత్యేక దృష్టిసారించి, మంత్రిగా నిధులు మంజూరు చేసి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని విన్నవించారు. ఆయన వెంట రజక సంఘం నాయకులు పైండ్ల రమేష్, కో ఆప్షన్ సభ్యులు ఎండి సాదిక్, చేనేత సొసైటీ డైరెక్టర్ దిడ్డి ప్రభాకర్, మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, నాయకులు బూర కుమారస్వామి పాల్గొన్నారు.

క్రిస్మస్ గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ 53వ డివిజన్ లష్కర్ సింగారంలోని బెతేల్ బాప్టిస్ట్ చర్చిలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రిస్టియన్ సోదరీమణులకు క్రిస్టమస్ గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణీ చేసారు. అనంతరం కేక్ కట్ చేసి ముందస్తుగా క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి క్రిస్మస్ సందర్భంగా పేదలకు క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయాలని ఆదేశించారని అందులో భాగంగానే శనివారం నేను లష్కర్ సింగారంలోని బెతేల్ బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ కానుకలు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. నేను ఎప్పుడు ఈ ఏరియాకి వచ్చిన, చర్చికి వచ్చిన ఇక్కడ ప్రజలు నన్ను చాలా ఆదరించారు. దేవుడి కృపవలన ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతి ఒక్కరు ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవాలని, ఆ ఏసుక్రీస్తు దీవెనలు ఎల్లప్పుడు మనతో ఉండాలని మీ ఇంట ఆనందాలు నిండాలని కోరుకుంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

ప్రేమ ఆప్యాయత పంచే పండుగ క్రిస్మస్

కాజీపేట : ప్రపంచం మొత్తం జరుపుకునే క్రిస్మస్ పండుగ ప్రేమ ఆప్యాయతకు నిదర్శమని ఆల్ఫా ఒమేగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ చైర్మన్ జాన్ మార్కండేయ అన్నారు. క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని 60 మంది నిరుపేద కుటుంబాలకు కులమతాలకు అతీతంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ట్రస్ట్ చైర్మన్ జాన్ మార్కండేయ, నిఖిల్ జాన్ లు హాజరై సరుకులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను ప్రపంచం మొత్తం జరుపుకుంటుందని, ప్రేమ ఆప్యాయత పంచే పండుగ క్రిస్మస్ అన్నారు, ఏసుక్రీస్తు చూపిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని కోరారు, ఈ కార్యక్రమంలో రమేష్, లక్ష్మణ్, ఐలేష్, అద్విక్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని డిప్యూటీ తహసిల్దార్‌కి మహాలక్ష్మి పథకంలో మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణంలో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు కోడపాక ప్రతాప్. తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. కానీ ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాల్సి ఉందని దానికోసం రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మసమాజ్ పార్టీ కొన్ని సూచనలు చేస్తూ అవి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఆర్టీసీ బస్సులో ఈ మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని, . నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తులకు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయవద్దని ఈ ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికుల పై పడుతుండడంతో ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కమిటీ నాయకులు బుస్సతిరుపతి మహారాజ్, రత్నాకర్, విష్ణు మహారాజ్, ప్రవీణ్, తిరుపత తదితరులు పాల్గొన్నారు.

కర్రకోత మిషన్ బహుకరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారులకు, బాలాజీ రైస్ మిల్, హనుమాన్ రైస్‌మిల్ యజమాన్యం కర్రకోత మిషన్‌ను శనివారం అందజేశారు. సందర్భంగా యజమాన్యం మాట్లాడుతూ విద్యుత్ వైర్లకు అంతరాయంగా కలగకుండా ఉండడానికి అడ్డు ఉన్న చెట్లను తొలగించడానికి కర్రకోత మిషన్‌ను ఏడీ ఐలయ్యకు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతుల సత్యం, మండల రవి, మేడిసాయి, హంస వినోద్, శివశ్రీను, రైస్‌మిల్ సిబ్బంది పాల్గొన్నారు.


కథల పుస్తకాలు చదివించాలి

నవతెలంగాణ-ఐనవోలు

విద్యార్థులచే కథల పుస్తకాలు చదివించి వారు నీతిని గ్రహించి నిత్యజీవితంలో అమలు చేసేలా చూడాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని ఐనవోలు హైస్కూల్లో నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్క్ బుక్స్, టెక్స్ట్‌బుక్స్, బోధన ప్రణాళికలను, టీఎల్‌ఎం వినియోగిస్తూ విద్యార్థులందరికీ అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను తరగతి గదిలో బోధన చేయాలని కోరారు. ప్రతిరోజు లైబ్రరీ పీరియడును ఉపయోగిస్తూ విద్యార్థుల చేత కథల పుస్తకాలు చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ చుంచుకాల లింగారావు, సిఆర్పి రేవతి కాంప్లెక్స్ లోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివ మార్కండేయ ఆలయంలో ఉత్తర ద్వారం దర్శనం

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సముదాయాలలో, శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో శని వారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని భక్తుల కు ఉత్తర ద్వారం గుండ స్వామి వారి దర్శనం కల్పించారు. ఉదయం 5 గంటలకు ఆలయ అర్చకులు మార్త రాజ కుమార్, ఆరుట్ల కృష్ణ మాచార్యులు వేదమంత్రోచ్చారణల మధ్య గోదా రంగనాయకుల స్వామి కార్యక్రమాలను నిర్వహించారు.

మం డల పరిధి గ్రామాలలోని వైష్ణవ ఆలయాలలో భక్తులకు ఉత్తర ద్వారం గుండా స్వామి వారి దర్శనాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి, భక్తులు పాల్గొన్నారు.

బీజేపీ అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకించండి

- రాష్ట్రంలోని నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు
- ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పోతినేని సుదర్శన్‌రావు



నవతెలంగాణ-ఎన్‌జీవోస్ కాలనీ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజలు, మేధావులు వ్యతిరేకించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పిలుపునిచ్చారు. హనుమకొండలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృత సమావేశానికి సుదర్శన్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో కనీవిని ఎరగని విధంగా లోక్‌సభ నుంచి 146 మంది సభ్యులను సస్పెండ్ చేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. దేశ రక్షణను ప్రధాని మోడీ గాలికొదిలేశారని విమర్శించారు. పార్లమెంటుపై అగంతకులు దాడిచేసిన అంశాన్నిలోక్‌సభలో చర్చించాలంటూ ప్రశ్నించిన ఎంపీలను మోడీసర్కారు అప్రజాస్వామికంగా సస్పెండ్ చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంటుపై దాడి చేయడమంటే, ప్రజాస్వామ్యంపైన, రాజ్యాంగంపైన జరిగిన దాడిగానే భావించాలని చెప్పారు. పార్లమెంట్‌ను రక్షించుకోలేని బీజేపీ, మోడీ ఈదేశాన్ని ఏ రకంగా కాపాడుతారని ప్రశ్నించారు. ఘటనకు కారణమైన ఎంపీని ప్రశ్నించకుండా సమస్యను చర్చించాలని ప్రతిపక్ష ఎంపీలు అడిగినందుకు బహిష్కరణ చేయడం మోడీ-షా నిరంకుశ ధోరణులకు నిదర్శనమని ఈ దాడితో ప్రపంచ దేశాల్లో భారత దేశ ప్రతిష్ట ఎంత దిగజారిందనేది ఆలోచించాలన్నారు. ప్రశ్నిస్తే కేసులు, పార్లమెంట్ నుంచి బహిష్కరణ, స్వేచ్ఛ, భావ ప్రకటన లేకుండా నియంతత్వ పోకడలతో మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు.

ఎన్నికల ముందు దేశ సరిహద్దుల్లో ఏదో ఒక సంఘటన సృష్టించి దేశ ప్రజల్లో భావోద్వేగాన్ని రగిలించి అధికారంలోకి రావడం తప్ప ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలనే ఆలోచన బీజేపీకి లేదన్నారు.

భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం సీపీఎం, వామపక్షాలు, లౌకిక శక్తులు చేస్తున్న పోరాటంలో దేశభక్తులు, ప్రజాస్వామికవాదులు, అభ్యుదయవాదులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్రంలో జరిగిన శాసన సభ ఎన్నికల్లో విజయం సాధించి నూతన ప్రభుత్వాన్ని అభినందించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవ రెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, టీ.ఉప్పలయ్య జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోతు వీరన్న, గొడుగు వెంకట్, జి.రాములు, డి.తిరుపతి, కాడబోయిన లింగయ్య, మండల, ఏరియా కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

దేశం గర్వించదగిన మహనీయుడు పీవీ : మంత్రి పొన్నం







నవతెలంగాణ-భీమదేవరపల్లి

దేశం గర్వించదగిన మహనీయుడు మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు అని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని పీవీ స్వగ్రామం వంగరలో పీవీ 19వ వర్ధంతి శనివారం జరిగింది. ఈ సందర్భంగా పీవీ విగ్రహానికి మంత్రితోపాటు పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పీవీని గౌరవించడం ప్రతి భారతీయుడు బాధ్యత అని మంత్రి పొన్నం అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ క్లిష్టపరిస్థితుల్లో ఉన్నప్పుడు తమ ఆర్థిక మేధాశక్తితో దేశాన్ని ముందుకు నడిపించిన మహనీయులు పీవీ నర్సింహారావు అని కొనియాడారు. విద్యావ్యవస్థను పటిష్టం చేసేందుకు నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. గత ప్రభుత్వం పీవీ స్మృతివనాన్ని ఏర్పాటు పనులు ప్రారంభించిందన్నారు. పీవీ స్మృతి వనాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాల పునర్వి భజనలో భాగంగా టిఆర్‌ఎస్ ప్రభుత్వం చరిత్రకారులు ఉద్యమకారులు పోరాట యోధులను విస్మరించిందన్నారు. పీవీ హుజురాబాద్ జిల్లా పేరుతో సాధన కమిటీ పనిచేస్తుందనే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, పివి మదన్ మోహన్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు పీవీ

హనుమకొండ చౌరస్తా : ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి పివి. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, హన్మకొండ బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశానిర్దేశం చేసిన ప్రజ్ఞాశాలి, బహుముఖ ఆర్థికవేత్త, బహుభాషా కోవిదుడు, దివంగత మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి, హన్మకొండ బస్టాండ్ కూడలిలో ఉన్న కాంస్య విగ్రహానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుబాషా కోవిదుడు అర్థశాస్త్రం, చరిత్ర, చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ 4 వ ముఖ్యమంత్రిగా విశేష సేవలందించిన తెలంగాణా ముద్దుబిడ్డముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 1972లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్థను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చారన్నారు.

ఆయన హయాంలోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకి రెసిడెన్సియల్ విద్యను ప్రారంభించారని పేర్కొన్నారు. దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని పగ్గాలు చేపట్టిన దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడినపెట్టిన మహామేధావి పార్టీకి కష్ట కాలంలో అండగా, అధిష్టానానికి విధేయుడిగా ఉంటూ, బాబ్రీ మసీదు వివాదం, 1991 ఆర్థికమాంద్యం, మహారాష్ట్రలో భారీ భూకంపం లాంటి సంఘటనలను సమర్థవంతంగా ఎదుర్కొన్నన్న వ్యక్తి పివి నరసింహ రావు అన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కూర వెంకట్, జిల్లా ఓబీసీ డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్‌యాదవ్, రాజు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పీవీ గొప్ప ఆర్థిక సంఘ సంస్కర్త

పరకాల : మాజీ దేశ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు గొప్ప ఆర్థిక సంఘసంస్కర్త, బహుభాష కోవిదుడని టిఆర్‌ఎస్ నాయకులు మడికొండ శీను అన్నారు. శనివారం మాజీ దేశ ప్రధాని పివి నరసింహారావు వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక అమరధామంలో నిర్వహించారు . ఈ సందర్భంగా దేశ మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు చిత్రపటానికి పూలమాలయసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మనదేశంలో మొదటి తెలంగాణ పౌరుడిగా ప్రధానమంత్రి సేవలందించడం యావత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు. నేడు ప్రపంచ దేశాలు మన ఆర్థిక సంస్కరణలను అనుసరిస్తుండడానికి ప్రధాన కారణం దేశ మాజీ ప్రధాని పీవీ అని కొనియాడారు. నేటి యువత పీవీ నరసింహారావు సేవలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు రాజు, సారయ్య, నాయకులు బండి సదానందంగౌడ్, మార్క రఘుపతి గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతరలో భక్తులకు ఇబ్బందులు కలగవద్దు

- అగ్రంపాడు జాతర సమీక్షలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూరు



అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు తగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆదేశించారు. శనివారం నిర్వహించిన అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లు సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే హాజరై సమ్మక్క సారలమ్మ గద్దేలను దర్శించుకుని పూజలు నిర్వహించారు. మినీ మేడారంగా పిలువబడే ఆగ్రం పహాడ్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై శనివారం ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ లోని శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద వివిధ శాఖల అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫిబ్రవరిలో జరిగే జాతరలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సౌకర్యాలు కల్పిస్తున్న తీరును శాఖల వారిగా అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.

గత జాతరలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలుసుకొని అవి పునరావృతం కాకుండా చేపట్టాల్సిన చర్యలను సూచించారు. ఏ పనులకు ఎంత మొత్తం నిధులు అవసరం ఉంటాయో డీటిఆర్‌లు తయారుచేసి సంబంధితపై అధికారులకు పంపాలని అవసరమైన నిధులను సమకూర్చేందుకు స్వయంగా తానే కలెక్టర్ వద్దకు వెళ్లి మంజూరు చేయిస్తామని అవసరమైతే ముఖ్యమంత్రి దష్టికి తీసుకువెళ్లి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంజూరు చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హామీ ఇచ్చారు. జాతరలో ముఖ్యంగా నీటి సమకూర్చుట, విద్యుత్ సమస్యలు పారిశుద్యం, అత్యంత కీలకమైనవి ఆయా శాఖలవారు ప్రణాళిక బద్ధంగా పటిష్టమైన కార్యాచరణతో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆ శాఖల అధికారులను ఎమ్మెల్యే నొక్కి చెప్పారు. మరోమారు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఆ సమయంలో గత జాతరలో జరిగిన శాఖల పరంగా ఖాతాలు, ఖర్చులు వివరాలు తెలపాలని అధికారులకు సూచించారు.అభివద్ధి పనుల విషయంలో రాజీ పడకూడదని నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి మంచి పేరు అధికారులు తెచ్చుకోవాలని కాంట్రాక్టు తీసుకున్న వారే పనులు పూర్తిచేసే బాధ్యతను తీసుకోవాలని సబ్ కాంట్రాక్టర్లు ఉంటే చర్యలు తీసుకుంటామని అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కేర్ల రాధిక రాజుగౌడ్, ఆర్డిఓ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో సురేష్ కుమార్, ఈవో శేషగిరి, మాజీ ఎంపీపీ బీరం సుధాకర్ రెడ్డి, అగ్రంపాడు సర్పంచ్ మాదాసి అన్నపూర్ణరాజు, ఎంపిటీసీ బోమ్మగాని భాగ్యలక్ష్మి రవి, కమలాపురం రమేష్, గోపు మల్లికార్జున్, ముద్దం సాంబయ్య, ఏరుకొండ రవీందర్ గౌడ్, సర్పంచ్‌లు పర్వతగిరి రాజు, కంచె రవికుమార్, పరికరాల వాసు పాల్గొన్నారు.

ఏకశిల హై స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సర్వమతాల సమ్మేళనమైన భారతదేశంలో అన్నిమతాల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో శనివారం హనుమకొండ నగరంలోని కేయూ సీ రోడ్‌లో గల ఏకశిల హై స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు చిన్నారులు మేరీమాత, ఏంజిల్స్, క్రిస్మస్ తాత వంటి దుస్తులతో చక్కగా ముస్తాబై రావడం జరిగింది. అందంగా అలంకరించిన క్రిస్మస్ ట్రీ చుట్టూ ఆటాపాటలతో కోలాహలం చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా క్రిస్మస్ విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన డ్రామా అందరిని ఆకర్షించింది. ఆ తర్వాత విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు, బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, క్రిస్మస్ అనేది క్రైస్తవుల పండుగ అయినప్పటికీ, విద్యార్థులు అన్నిమతాల వారిని సమానంగా గౌరవించాలని, సోదరభావంతో కలిసిమెలిసి మెలగాలనే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలు చేయడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి , ఉపాధ్యాయనీలు స్వప్న, స్వాతి, కల్పన, సుమలత, జ్యోతి, లిల్లి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

క్రిస్మస్ గిఫ్ట్‌లను పంపిణీ చేసిన దాస్యం



హనుమకొండలోని మిషన్ హాస్పిటల్‌లో క్రిస్మస్ వేడుకల సందర్భంగా హాస్పటల్‌లో గత 50 ఏళ్ల నుండి పనిచేస్తున్న సిబ్బందికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పంపిణీ చేశారు. సిబ్బందితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి అనేక స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈహాస్పటల్ నిర్వహించబడుతుందని,ఎన్ని ఒడిదడుకులొచ్చిన, సిబ్బంది ఇందులో పనిచేసి వచ్చేటువంటి వారికి ఎటువంటి ఇబ్బందులు కడగకుండా పనిచేస్తున్నారని అన్నారు. బైబుల్లో చెప్పిన విధంగా వచ్చినటువంటి ధనంలో దశమ భాగం సేవ కోసం వినియోగించాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి వినియోగించానని తెలిపారు.

హాస్పటల్ లో ఉన్నటువంటి పరిస్థితులను ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి, హాస్పటల్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్,కార్పొరేటర్ నర్సింగ్,ఉమ్మడి వరంగల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు నయిముద్దీన్,మాజీ డిప్యూటీ మేయర్ సిరాజుద్దీన్,నాయకులు పరుశురాం,సదానందం,విజయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కాజీపేట

ఓరుగల్లు మహా నగరంలో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో శనివారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివార్లకు ఉదయం 5 గంటల నుండి ప్రత్యేకపూజలు, పాతకాల మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషుభారతి, అర్చకులు పరాశరం విష్ణు వర్ధనాచా ర్యులు, రాగిచేడు అభిలాష్‌శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ ఆలయ సిబ్బంది భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మెట్టుగుట్టని దర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



కాజీపేట మండలం మడికొండ నందు గల మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని ముక్కోటి ఏకా దశి సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్.నాగరాజు సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పిలవడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ కాంటెస్ట్ ఎంపీ సాంబయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తొట్ల రాజుయాదవ్,నాయకులు బిల్ల రవీందర్, బైరి కొమురయ్య, దువ్వవిజయ్, వరలక్ష్మి, లింగమూర్తి, మోహన్, రమేష్, సంపత్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అరబిందో హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-జనగామ



జిల్లా కేంద్రంలోని అరబిందో హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీస్తు జననం, క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే క్రిస్మస్ పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి క్రీస్తు జననం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మేరిలత, ఉమారాణి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పాలకుర్తి



మండల కేంద్రంలో గల శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి స్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావులు శనివారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయంతితో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్లు మల్లీశ్వరి, తహెర బేగం, సరళ, శ్రీదేవి, అన్వర్ వున్నిసా బేగంలతోపాటు అంగన్వాడి కార్యకర్తలు అరుణ, గీత, వసంత తదితరులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



లక్ష్య సాధన కోసం విద్యార్థులు పట్టుదలతో చదవాలి

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

లక్ష్య సాధన కోసం విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మహాత్మ హెల్పింగ్ హాండ్స్, డాక్టర్ చుక్కా రామయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను శనివారం మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో గంట రవీందర్ మాచర్ల పుల్లయ్యలతో కలిసి అందజేశారు. అంతకు ముందు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంట రవీందర్, మాచర్ల పుల్లయ్య, ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డితో కలిసి ప్రతి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి మౌలిక వసతులను గుర్తిస్తామని, సమస్యల పరిష్కారం పై దృష్టి పెడతామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు, పాలకుర్తి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శోభారాణి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నక్క సంజీవ, సర్పంచు మంద కొమురయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ మండల కార్యదర్శి బైరు భార్గవ్, గిరిజన బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మనోహర తో పాటు ఉపాధ్యాయులు నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పాలనలో మహిళలకు పెద్దపీట

- కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ హయాంలోనే అటు దేశంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ మహిళలకు పెద్దపీట వేస్తోందని, పరిపాలనలో వారికి అత్యంత ప్రాముఖ్యత లభిస్తుందని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికె ఇందిర అన్నారు. శనివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం మహిళలకు పెద్ద పీట వేస్తూ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాలు కల్పించడం పట్ల యావత్ మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. టిఆర్ఎస్, బీజేపీ పార్టీ వాళ్ల ఆటో డ్రైవర్లను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై ధర్నాలకు ఉసిగొల్పడం శోచనీయమన్నారు. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12,000 ఇస్తామని ప్రభుత్వం చెప్పిందని, అది కాదని ఆటోడ్రైవర్లు రోడ్లమీద ఎక్కి ధర్నాలు చేయడం సమంజసం కాదన్నారు. ఒక మహిళలు మాత్రమే ఆటోలో ప్రయాణించకపోతే వారికి వచ్చిన నష్టమేం లేదని పురుషులు, స్టూడెంట్స్, ఇతరులు ఆటోలో ప్రయాణిస్తున్నారని చెప్పారు. కుటుంబంలో మీ భార్య కానీ తల్లి కానీ కూతురు కానీ కోడలు కానీ ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం చేస్తున్నారు కదా..? అది మీకు లాభమే కదా..? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు వంగాళా కళ్యాణి, సుంకరి నిర్మల, మండలం మహిళా అధ్యక్షురాలు కాముని జయ, కాంగ్రెస్ మహిళా నాయకురాలు కూకట్ల జయ తదితరులు పాల్గొన్నారు.



క్రైస్తవుల అభ్యున్నతికి అభివృద్ధికి కాంగ్రెస్ కృషి : కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మతసామరస్యం, శాంతి వెల్లివిరియాలని, ప్రతీ ఒక్కరు ఆత్మగౌరవంతో బతకాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష అని, క్రైస్తవుల అభివృద్ధికి, అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి చేస్తుందని మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక గాయత్రి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన క్రిస్టమస్ వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా వేడుకలను నిర్వహించారు. అనంతరం క్రిస్టియన్ మత పెద్దలు పాస్టర్లు బిషప్ పాస్టర్ నల్లజాన్ అధ్యక్షతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకల శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కౌన్సిలర్ వంగాల కళ్యాణి, నాయకులు బడికె కృష్ణస్వామి, పాస్టర్లు బొట్ల నర్సింగరావు, మేకల స్వామి, బక్క శ్రీనివాస్, దామెర జేమ్స్, బక్క ప్రవర్తన, అబ్రహం లింకన్, నిర్మల, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన చేనేత సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-పాలకుర్తి



అటవీ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను మండలంలోని గూడూరు చేనేత సొసైటీ చైర్మన్ రచ్చ కృష్ణమూర్తితో పాటు సొసైటీ డైరెక్టర్లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ చేనేత సొసైటీల అభివృద్ధిపై ప్రభుత్వం చొరవ తీసుకునే విధంగా దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాపోలు రామ్మూర్తి, బిట్ల నాగభూషణం, గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వల్మిడి ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

వల్మిడి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శనివారం మండలంలోని వల్మిడీ లోగల శ్రీ సీతారామచంద్రస్వామి వైష్ణవ ఆలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డితో కలిసి ఉత్తర ద్వారా దర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డిని ఆలయ అర్చకులు వేద మంత్రాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఆలయంలో నిరంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు అర్చకులు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రసిద్ధిగాంచిన పురాతన ఆలయం అని, వైష్ణవ ఆలయం ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అన్నారు.

అర్చకులతో పాటు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారని, అర్చకులను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కత్తి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, ఉప సర్పంచ్ నీరటి సోమయ్య, కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు నీరటి చంద్రయ్య, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నాయకులు పోగు శ్రీనివాస్, నలమాస రమేష్‌గౌడ్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, లోని శ్రీనివాస్, గాండ్ల సత్తయ్య, మల్లారెడ్డి, రవీంద్రరావు, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్, యాకసోమయ్య, చిలువేరు కృష్ణమూర్తితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రైస్తవులకు కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే...

ఏసుక్రీస్తు మార్గం అందరికీ స్ఫూర్తిదాయకమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో పేద క్రైస్తవులకు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుష్కూరి శ్రీనివాసరావు, డీపీఓ రంగాచారి, తహసీల్దార్ తీరందాస్ వెంకటేశంతో కలిసి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రిస్టమస్ వేడుకలను భక్తి శ్రద్ధలతో క్రైస్తవులందరూ ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రైస్తవుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.



ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కమ్మగాని పుష్పలీల నాగన్న, ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, కాంగ్రెస్ మండల కార్యదర్శి బైరు భార్గవ్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ దేవస్థాన చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు గౌడ్ భాస్కర్ గౌడ్‌లతో పాటు పాస్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

కోవిడ్ రోగులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర హెల్త్ కమిషనర్ డాక్టర్ క్రిస్టినా

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రంలో కోవిడ్ పెరిగే సూచనలు ఉన్నందున మహానుకోట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో ప్రత్యేకంగా కోవిడ్ వార్డు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర హెల్త్ కమిషనర్ డాక్టర్ క్రిస్టినా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా డాక్టర్ క్రిస్టినా, కమిషనర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, మిషన్ డైరెక్టర్ ఎన్‌హెచ్‌ఎంఆర్‌వి కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో గవర్నమెంట్ హాస్పిటల్, ప్రైవేట్ హాస్పిటల్‌లో కోవిడ్ సంబంధించిన ప్రత్యేకమైన వార్డు ఏర్పాటు చేయాలని, ఎమర్జెన్సీ మెడిసిన్స్, ఆక్సిజన్ సిలిండర్స్, ఆర్టిపిసిఆర్ టెస్, ర్యాపిడ్ టెస్ట్‌కి సంబంధించిన కిట్స్ అన్ని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా కరోనా లక్షణాలు, సాధారణ జ్వరం, ముక్కు కారడం, ఒళ్ళు నొప్పులు,దగ్గు, గొంతులో నొప్పి లక్షణాలున్నచో వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులను సంప్రదించాలని కోరారు. ప్రజలందరికీ అవగాహన



కల్పించాలని జిల్లాలో ఉన్న వైద్యాధికారులకు, ఆరోగ్య సిబ్బంది, ఆశాలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైద్య విధాన పరిషత్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రాములు, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ మురళీధర్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డీపీవో రుక్కుద్దీన్, డిడియం సామిత్, కెవి రాజు హెల్త్ ఎడ్యుకేటర్ అధికారులు పాల్గొన్నారు.



వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి

- వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు పరశురాం నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి/పాలకుర్తి రూరల్

వాణిజ్య ఆహార పంటలతో పాటు చిరుధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలని పాలకుర్తి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ రైతులకు సూచించారు. ఎన్టీఎల్ 35 దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బెటర్ కాటన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని గూడూరు రైతు వేదికలో జాతీయ వ్యవసాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఆరోగ్య విద్యా అధికారి సందేశ్ శ్రీనివాస్, పరశురాం నాయక్ మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయ సాగు విధానం పై రైతులు శ్రద్ధ చూపాలని, పంటలకు హాని చేసే మందులను వాడరాదని, పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ బీసీఐ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని పంటలు పండించడంలో సుస్థిరమైన వ్యవసాయ పద్ధతుల యొక్క ప్రాముఖ్యత రైతుల సంక్షేమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో శ్రీనివాస్, ఏఈఓ సంధ్య, ఇంటెల్ 35 పియు మేనేజర్ వెంకటేశ్వర్లు, గ్రామ రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సారయ్య, వివిధ గ్రామాల బీసీఐ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల నిరసన

నవతెలంగాణ-బచ్చన్నపేట

సీఎం డౌన్ డౌన్ అని నినాదాలతో బచ్చన్నపేట చౌరస్తాలో ఆటో యూనియన్ కార్మికులు ధర్నా చేపట్టారు. శనివారం మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆటో కార్మికులు తమ పొట్ట గూటిని పట్టించుకోకుండా మహాలక్ష్మి పేరుతో తమ జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ ఆవేదనను గుర్తించి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ నిత్యం ఆటో నడిపితే గాని తమ కుటుంబ పోషణ గడవదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో నడవకపోవడంతో కిస్తీ కట్టలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం తమకు నెలకు 50 వేల రూపాయలు భృతి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు సందెల లక్ష్మణ్, ఐలయ్య, కంటెం కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



పీవీఆర్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి పీవీఆర్ పాఠశాలలో శనివారం ప్రీ క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ పి.వెంకట్ రెడ్డి, చైర్‌పర్సన్ శ్రీలత రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పీవీఆర్ ఉపన్యసిస్తూ, క్రీస్తు సందేశం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా జీసస్ పుట్టిన రోజున పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన వివిధ క్రీస్తు సంబంధిత కార్యక్రమాలు డాన్సులు, నాటికలు, డ్రామాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





పూజిత అక్షితల వితరణ మహోత్సవం

నవతెలంగాణ-లింగాలఘనపురం

రాములవారి అక్షింతలు మన కోసం మన బండ్లగుడెం బండగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి జీడికల్ శ్రీ సీతారాముల దేవస్థానంలో పూజలందుకొని తిరిగి మరల లింగాలగణపురం పురవీధుల్లో స్వామివారి యొక్క అక్షింతలను వీధి వీధి భక్తి నామస్మరణలతో ఊరేగించారు. శనివారం అన్ని మండలాల్లోని గ్రామాల వారికి స్వామి వారి అక్షింతలను అందజేశారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా వీహెచ్‌పీ-సంయోజక్ మంచిర్యాల రవీందర్, సాహసం యోజక్-దంతుల శేఖర్ జి, బండ్లగూడెం గ్రామ సర్పంచ్ కాటన్ విజయ్ కుమార్ స్వామి, ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, లింగాలగణపురం బీజేపీ అధ్యక్షులు గొరిగే సంపత్, కామెడీ నాగరాజు, ఎదురు నాగరాజు, శెట్టిపల్లి దయాకర్ రెడ్డి, మండలంలోని పలు గ్రామాల ప్రజలు మంగళ హారతులతో పార్టీలకు అతీతంగా పాల్గొని పెద్ద ఎత్తున రామ భక్తిని చాటి రాములవారి అక్షితల ఆశీర్వాదం తీసుకొని విజయవంతం చేశారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుగులోతు రవీందర్ నాయక్ శనివారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీయ చేశారు. ఒక పక్క ఉపాధ్యాయ వృత్తిలో పని చేస్తూనే మరోవైపు తన వంతు సహకారంగా సమాజ సేవా కార్యక్రమాలతో పాటు, తన వంతు సహాయ సహకారాలను నిరు పేదలకు అందిస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నాడు. తాను పని చేస్తున్న పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడం కోసం దాతల నుండి విరాళాలు సేకరించి పాఠశాల అభివృద్ధితో పాటు, విద్యార్థులకు చదువుల పట్ల ఆసక్తి పెంచడం కోసం వారిని చైతన్య పరుస్తూ విద్యాబోధన చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత వెంకటరమణ, మాజీ సర్పంచ్ అరేం నాగేశ్వరావు, రవి, వెంకట్ నారాయణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

బాలయేసులో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మినీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఫాదర్ దిలీప్ కూమర్, ఇరుదయరాజు హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు క్రీస్తు జననం గూర్చి వివరించారు.అదే విధంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు ఉపాధ్యాయులు ఖాజా, మదన్మోహన్, మహేష్, కృష్ణ, మాధవి, అనిత, విజయలక్ష్మి, సరిత తదితరులు పాల్గొన్నారు.



మా జీవితాలతో ఆడుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదు

నవతెలంగాణ-జఫర్‌గడ్

జోన్ల పేరుతో రేపటి తరానికి ప్రతీకలమైన మా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఏమాత్రం ఊరుకునేదిలేదని స్వేరో స్టూడెంట్ యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు మాదారపు విజయ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థులమైన మాకు ఉద్యోగ అవకాశాలల్లో పూర్తిగా అన్యాయం జరుగుతుందని, యాదాద్రి జోన్ పరిధిలో ఉన్న జఫర్‌గఢ్ ప్రాంతాన్ని భద్రాద్రి జోన్లో కలపాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు మా న్యాయమైన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.



విజయడైరీకి సీనియర్ ఐఏఎస్‌ను నియమించాలి

- విజయ డైరీ రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్



నవతెలంగాణ-జనగామ

విజయ డైరీకి సీనియర్ ఐఏఎస్ అధికారిని ఎండిగా నియమించాలని విజయడైరీ రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం జనగాం జిల్లా కేంద్రంలోని పూసల భవన్‌లో తెలంగాణ విజయడైరీ పరిరక్షణ సమితి రాష్ట్ర సదస్సు రాష్ట్ర కో కన్వీనర్ ఇమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో విజయడైరీ రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విజయడైరీలో జరుగుతున్న అక్రమలను గుర్తించి విచారణ చేసి పాడిరైతుల సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. విజయడైరీలో రిటైర్ మెంట్ అయినా మళ్లీ సర్వీస్‌లో ఉన్నా వారిని వెంటనే సర్వీస్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. విజయడైరీకి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2 లక్షల మంది రోజువారీగా గ్రామాలనుండి సుమారుగా 5లక్షల లీటర్లు పాడిరైతులనుండి స్వచ్ఛమైన బర్రెల, ఆవుల పాలు సేకరించి డైరికి పంపిస్తున్నారు. కాని డైరీలోని అధికారుల నిర్లక్ష్యం వలన సేకరణ జరిగినప్పటికి అధికారులు సేల్స్ పైన దృష్టి సారించకుండా నిర్లక్ష్యధోరణిలో వ్యవహరిస్తున్నారు. దీనికి ముఖ్య కారణం అధికారులు లేమీతో వ్యవహరిస్తూన్నారు. దీని వలన పాడి రైతులందరు నష్టలభారీన పడుచున్నారు. కావున తక్షణమే ప్రభుత్వ విజయడైరీలో అవగాహన లేని అధికారులను మారుస్తూ సీనియర్ కలిగి డిప్యూటీ డైరెక్టర్ హోదా కల్గిన వారిని మాత్రమే జిల్లాలో డిడిలుగా నియమీంచాలి, కాని ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితిలలో ఇంచార్జి డిప్యూటీ డైరెక్టర్ లాగా నియమించడం వలన వారి యొక్క అవగాహనా లోపంతో జిల్లా పాడిపరిశ్రమ అస్తవ్యస్తంగా మరిందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి విజయడైరికి సీనియర్ ఐఏఎస్‌ను ఎండిగా నియమీంచి జిల్లాలో పాడిరైతులకు న్యాయం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ రసమల్ల రాజయ్య, దేవరుప్పుల మండల చేర్మెన్ కాసారపు ధర్మరెడ్డి, పెంట రమేష్, మేకల నాగేశ్వరావు, సునీల్ కూమర్, తాడేం రవి, నీల రంజిత్, మహేందర్ రెడ్డి,జనగాం జిల్లాలోని అన్ని గ్రామాలలోని సోసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మసను ఆనందంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్



నవతెలంగాణ-ఇనుగుర్తి

క్రిస్మస్ పండుగను ఆనందోత్సవాల నడుమ జరుపుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని గురు క్రీస్తు సంఘం మందిరంలోని పాస్టర్ వీరాచారి ఆధ్వర్యంలో క్రిస్మస్ దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నివర్గాల పేదలు సంతోషంగా పండుగలను జరుపుకోవాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు.ఈ కార్యక్రమంలో క్రీస్తు సంఘం మందిరం పాస్టర్ వీరాచారి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కురెళ్లి సతీష్, జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్, దేవులపల్లి వెం కన్న, చిన్నాల వెంకన్న, కొట్టంమహేందర్, కుంచాల రమేష్, చిన్నాల కట్టయ్య, ఎండి సలీం, గండు అజయ్, కొట్టం చరణ్, కూటికంటి కిరణ్, కాయితోజు రాజ్‌కుమార్, ప్రశాంత్, యాకన్న గ్రామ అధ్యక్షులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

క్రిస్మస్ గిఫ్టులు పంపిణీ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలో రైతు వేదికలో శనివారం ఏర్పాటు చేసిన క్రిస్మస్‌గిఫ్టల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, ఎంపీడీవో రవీందర్ రావు ఏసుక్రీస్తు పుట్టినరోజు వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి క్రిస్మస్ బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ విజయం సాధించిన తర్వాత మొదటి సారిగా కేసముద్రం మండలంలో అడుగుపెట్టడం నా అదృష్టంగా భావిస్తూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాగానే మంచి రోజులు వచ్చాయని ఆయన అన్నారు. టిఆర్ఎస్ నాయకులు డబ్బు ధనము మదము పెరిగిపోయాయని వారికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. నా గెలుపుకు క్రిస్టియన్ లందరూ గత 20 రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అన్ని చర్చిల పాస్టర్స్ అందరు నన్ను ఆశీర్వదించి ప్రేమాభిమానాలు చూపించారని తెలిపారు. తప్పనిసరిగా క్రిస్టియన్ సోదరుల సమస్యలు ఒక్కొక్కటి తీరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవీంద్రరావు, కేసముద్రం వ్యవసాయ అధికారి బానోత్ వెంకన్న, ఏపీఎం రాజీవ్, పాస్టర్స్ కుమారస్వామి, వివిధ చర్చిల పాస్టర్స్, సోదరులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీకి ఘన నివాళి



నవతెలంగాణ-మహబూబాబాద్

భారత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు మానుకోటలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఘనంగా నివాళి అర్పించారు. పీవీ వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళి నాయక్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ క్యాబినెట్లో మంత్రిగా అనేక శాఖలను నిర్వహించారన్నారు.ఈకార్యక్రమంలో టీపీసీసీ ఎస్టీ సెల్ స్టేట్ కో-ఆర్డినేటర్ గుగులోతు వెంకట్ నాయక్, మహబూబాబాద్ అర్బన్ ఓబీసీ అధ్యక్షులు లింగాల వీరభద్రం గౌడ్, ఓబీసీ రాష్ట్ర కో-కోఆర్డినేటర్ రాందాస్,వార్డుకౌన్సిలర్ బుజ్జి వెంకన్న, హరినాయక్, ఆరేంద్ర వెంకటేశ్వర్లు చారి, చెన్న సీతారాములు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు, సల్వాది దిలీప్, తేజావత్ శంకర్ నాయక్, గుగులోతు రాములు నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 18 మందికి ఉద్యోగాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కలెక్టరేట్‌లోని ఉపాధి కార్యాలయంలో శ్రీ సాయి అగ్రి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో 18 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ తెలిపారు. కంపెనీ ఉద్యోగవకాశాలను కల్పించుటకు శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు 48 మంది అభ్యర్థులు హాజరయ్యారని, ఇంటర్వ్యూల అనంతరం 18 మందికి ఈ సంస్థలో ఉద్యోగాలు కల్పించామని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కార్యాలయం సిబ్బంది, సంస్థ హెచ్ఆర్ సందీప్, శ్రీనివాస్, యంగ్ ప్రొఫెషనల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రిస్టియన్, మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి



నవతెలంగాణ-పెద్దవంగర

క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ జ్యోతిర్మయి సుధీర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని చర్చిలో క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు ప్రపంచానికి ఆదర్శనీయ మన్నారు. ప్రేమ, జాలి, కరుణ ప్రతీ ఒక్కరిపై చూపించాలని యేసుక్రీస్తు బోధించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున క్రిస్మస్ వేడుకలకు తరలివచ్చిన క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐ భూక్యా లష్కర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సర్పంచ్లు ధరావత్ రాజేందర్, ధరావత్ భీమా, గాజుల శోభ ప్రసాద్ రావు, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, ఎర్ర సబిత, బానోత్ విజయ సోమన్న, ఈరెంటి అనురాధ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, దుంపల శ్యాం, బండారి వెంకన్న, సీతారాం నాయక్, అనపురం శ్రీనివాస్, అనపురం వినోద్, పాస్టర్లు డేవిడ్ రాజు, జలగం జాషువా, సుధాకర్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

- వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలి
- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు



నవతెలంగాణ-తొర్రూరు

భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలను ఈ నెల 26న ఘనంగా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు పిలుపు నిచ్చారు. తొర్రూరులో శనివారం సీపీఐ పార్టీ మండల కార్యవర్గ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓమ బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సీపీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలు,వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పుటికప్పుడు ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగుతున్న సీపీఐ ఆవిర్భావ దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్, ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య, వీరన్న, ఎల్లయ్య, ప్రభాకర్, బూరుగు యాదగిరి, యువజన నాయకులు కోటగిరి ఏకాంతం, రైతు సంఘం నాయకులు సాయి రెడ్డి నరసింహారెడ్డి, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన కళ్లెం గ్రామస్తులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన తిప్పారపు యాకూబ్, గ్రూప్ సభ్యులు (జీసస్ రేవలేసన్ చర్చ్ తరుపున) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి, మర్యాద పూర్వకంగా కలడవడం జరిగింది. వీరితో పాటు టీ.యాకోబు, సునీల్, పాస్టర్ లాజర్, బ్రదర్ మోజెస్ పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయ రైతులుగా పేరొందాలి : కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఆరుగాలం కష్టంచే రైతులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భూసారాన్ని పరిరక్షించే సేంద్రీయ వ్యవసాయ రైతులుగా పేరొందాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలాజీ గార్డెన్‌లో రైతు సహాయ వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు దినోత్సవంలో జిల్లా కలెక్టర్ శశాంక పాలొన్నారు. రైతులు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని భూసారాన్ని పరిరక్షిస్తూ సేంద్రీయ వ్యవసాయంతో స్థిరాదాయం కలిగించే పంటలను పండించి ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.వ్యవసాయం పండుగలా చేపట్టాలని కోరారు. ఆత్మవిశ్వాసంతో అధిక దిగుబడులు సాధిస్తూ స్థిరాదాయం పొందే ప్రతీ ఒక్క రైతును ప్రోత్సహిస్తున్న ఆదర్శ రైతులకు రైతాంగానికి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లక్షలోపు వ్యవసాయం సేద్యం ఉన్న ఈ ప్రాంతం నాలుగు లక్షల 40 వేల ఎకరాలకు చేరుకున్నదంటే ఈ ప్రాంతం ఇంటిల్లిపాది కష్టించి పని చేయడమే కారణంగా పేర్కొన్నారు. రెండు లక్షల 20వేల ఎకరాలు వరి సాగు, ఒక లక్ష ఎకరాలు మిర్చి, 60 వేల ఎకరాలు పత్తి సాగు చేస్తున్నారని తమ దృష్టిలో ఉందన్నారు. భూమి తన శక్తిని కోల్పోకుండా భూసారాన్ని పరిరక్షించే బాధ్యత కూడా రైతు పైనే ఉన్నదన్నారు. ఎరువుల వినియోగంతో జిల్లా ప్రథమ స్థానంలో ఉన్నప్పటికీ మిర్చి పంటకు అధికంగా మందులు వినియోగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. రైతాంగం దీర్ఘకాలిక ప్రయోజనాలు దెబ్బ తినకుండా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు చేపట్టి రైతు స్థిరంగా వ్యవసాయం కొనసాగిస్తున్నప్పుడే ఆదర్శ రైతులుగా కీర్తింపబడతారని రైతాంగం ఆ దిశగా మొగ్గు చూపాలన్నారు. ఆదర్శ రైతు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతాంగం కొరకు పోరాడిన దివంగత స్వర్గీయ మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని 2001 నుండి ఈ రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ఆధారంగా రైతు ఆదాయం కొరకు పెట్టుబడిలో 50 శాతం ప్రభుత్వాలు భరించినప్పుడే రైతు నిలదొక్కుకుంటాడన్నారు. వ్యవసాయ సేద్యంపైఆసక్తి తగ్గుతుందని, ఎరువులు వాడకం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రణాళికతో ఎరువులను తగ్గిస్తూ సేంద్రీయ ఎరువుగా మారాలన్నదే తమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో నేటికీ ఎరువుల కొరత లేదని ఇది జిల్లా యంత్రాంగాన్ని అభినందించాల్సిన విషయం అన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను చేపడుతూ సేంద్రీయ ఎరువులతో వ్యవసాయం చేపడుతూ శాస్త్రవేత్త సలహాలు, సూచనలతో ఆర్థికంగా రైతు నిలదొక్కు కోవాలన్నదే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. అనంతరం రైతులను సన్మానించారు. రైతుల కొరకు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ తిలకించారు. అంతకుముందు రైతులు జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దేవి రెడ్డి, నరేంద్ర స్వరూప్, పద్మనాభరావు, కృష్ణారెడ్డి, జయశ్రీ, హరీష్, మోహన్, కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ మాలతి, వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీనారాయణ, ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

యువత విద్యతో పాటు ఆటపాటలలో కూడా ప్రావీణ్యం చూపించాలి



యువత విద్యతోపాటు ఆటపాటలలో కూడా ప్రావీణ్యం చూపించాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ 2023-యువజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ యువత ఇష్టపడి విద్యనభ్యసించాలని, కళాశాల నుండే కోరుకున్న లక్ష్యం సాధించేందుకు దిశా నిర్దేశం జరగాలని, ప్రణాళిక పరంగా లక్ష్యాన్ని సిద్ధం చేసుకుని ఉన్నత విద్యపై దృష్టి సారించాలన్నారు. యువత ఏ విద్యనభ్యసించిన ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసించినట్లయితే ఆశించిన స్థానాన్ని చేరుకోగలుగుతారన్నారు. స్వామి వివేకానంద తక్కువ కాలమే జీవించిన యువతలో కలకాలం నిలిచి ఉండేలా స్ఫూర్తిని నింపారన్నారు. విద్యార్థులు ఎవరూ తక్కువ కాదని, ఎవరి ప్రతిభా పాటవాలు వారివని ఒకరితో ఒకరు పోల్చుకోరాదని, పోటీ తత్వం అలవర్చుకోవాలని,ప్రగతి సాధించాలని సూచించారు. గడచిన కాలం తిరిగి రాదని ప్రణాళికతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత స్థాయికి చేరుకుంటామన్నారు. అనంతరం యువజన ఉత్సవాలలో పాల్గొన్న అధికారులకు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సదానందం, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాస రావు, నలంద, వికాస్ తదితర కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడుతాం

- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



నవతెలంగాణ-మరిపెడ

దేశంలో, రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడటంలో కాంగ్రెస్ ముందుంటుందని సెక్యులరిజాన్ని కాపాడేది కాంగ్రెస్ పార్టీ అని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. శనివారం క్రిస్మస్ వేడుకలలో భాగంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక భార్గవ ఫంక్షన్ హాల్‌లో 360 మంది క్రిస్టియన్ల కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామచంద్రనాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన క్రిస్మస్ వేడుకలు అద్భుతంగా జరుపుకున్నారని తెలిపారు. అట్లాగే అన్ని మతాలను గౌరవించే పద్ధతిని కాంగ్రెస్‌కి ఉందని, మొదటి నుంచి మత సామరస్యానికి ప్రతీకగా పనిచేస్తూ దేశంలో సెక్యులర్ భావాలను కాపాడటంలో కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి చాలామంది క్రిస్టియన్లు ప్రార్థనలు చేసి ఏసుప్రభువును వేడుకున్నారన్నారు. కేక్ కట్ చేసి క్రిస్టియన్లకు పంచి అడ్వాన్స్‌గా వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజు, ఎంపీడీవో కే.ధన్‌సింగ్, సీనియర్ అసిస్టెంట్ భూక్య నంద నాయక్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు తాజుద్దీన్, పాస్టర్ల అసోసియేషన్ గౌరవ సలహాదారులు ఉప్పల జాషువా, ఈ.భాస్కర్, సిహెచ్.రామాచారి, ఎస్.దావీద్, దేవ సాయం, టైటాస్, మీఖిల్, జాను ప్రసాద్, వినయ్ కుమార్, పాల్ ఉపేందర్, మొత్తాయి, దావీద్, రవి సాగర్, కృప వరం, అశోక్ పాల్, పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి, షాద్ ముబారక్ చెక్కులను 56 మందికి లబ్ధిదారులకు అందజేశారు.

రెగ్యులర్ డాక్టర్ లేక రోగుల ఇబ్బందులు..?



- పడిగాపులు కాస్తున్న రోగులు..!

నవతెలంగాణ-మరిపెడ

డాక్టర్లు సరైన సమయానికిరాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు పడిగాపులు కాస్తూ డాక్టర్ కోసం రోగులు ఎదురుచూస్తున్న వైనం మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లు రెగ్యులర్‌గా రావటం లేదని రోగుల ఆరోపిస్తున్నారు. రోజు విడిచి రోజు వస్తున్నారని అప్ అండ్ డౌన్‌తో సరైన సమయానికి రాక హాస్పిటల్ కోసం వచ్చిన రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. ఈ విషయం రోగులు బయట చెప్పడంతో స్థానిక వైద్య సిబ్బందిని కొందరు ప్రశ్నించగా, డాక్టర్ ట్రైనింగ్ వెళ్లిందని ఆమె రాకపోవడంతో ఇక్కడ పేషెంట్లను చూసేవారు లేరని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన డాక్టర్ రవి వెళ్లిన తర్వాత ఈ హాస్పిటల్‌కు సరైన డాక్టర్లు ఎవరు ముందుకు రావడంలేదని, దిక్కు,మొక్కు ఎవరూ లేరని విమర్శలు వస్తున్నాయి. ఆయన వెళ్లిన తర్వాత ఉగ్గంపల్లి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఇన్చార్జి ఇవ్వగా మళ్లీ ఆయనను మార్చి మరో డాక్టర్‌ని కేటాయించినట్లు తెలిసింది. ఇన్చార్జిగా ఉన్న వారు రెగ్యులర్‌గా రాకపోవడంతో రోగులు సమస్యలతో సతమతం అవుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. డయాగ్నిక్ సెంటర్‌లో పనిచేస్తున్న సిబ్బంది కూడా రెగ్యులర్‌గా రాకపోవడంతో బీపీ, షుగర్, రక్త పరీక్షల కోసం వచ్చే రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో వంద పడకల హాస్పిటల్‌గా తీర్చిదిద్దడానికి సిద్ధపడుతున్న తరుణంలో ఇక్కడ డాక్టర్‌ల కొరత ఉండటంతో హాస్పటల్ అధోగతి పాలవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేగాక ఇక్కడ సరైన డాక్టర్ లేకపోవడంతో డెలివరీ కేసులు సక్రమంగా రావడం లేదని ప్రభుత్వ హాస్పటల్ సరైన సిబ్బంది లేకపోవడంతో అంత ప్రైవేట్ హాస్పిటల్లో ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్‌ను కేటాయించాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

మున్సిపల్ పరిపాలనను పట్టించుకోని కలెక్టర్

- మున్సిపల్ కమిషనర్, టీపీఓను నియమించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

గాడి తప్పిన మున్సిపల్ పాలనను జిల్లా కలెక్టర్ పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. జనగామ పట్టణంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షత వహించగా సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని 30 వార్డులలోని ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. అవినీతి కమిషనర్ ఏసీబీకి పట్టుబడిన తర్వాత ప్రత్యేక పాలనాధికారు లేకుండా పోయిందన్నారు. ఉన్న చైర్మన్ తన పదవిని కాపాడుకోవడానికి సరిపోతుందన్నారు. మున్సిపల్ కమిషనర్‌తో పాటు డిపిఓ లేకపోవడంతో సమస్యలన్నీ పేరుకపోయాయన్నారు. జనగామ మున్సిపాలిటీ వరంగల్ ఉమ్మడి జిల్లాలో ఏ గ్రేడ్‌గా ఉన్నటువంటి మున్సిపాలిటీని అవినీతి మయంతో జనగామ జిల్లా పరువు తీశారన్నారు.జనగామకు సీనియర్ నాయకులు మున్సిపల్ చైర్మన్ అయితే ప్రజల కష్టాలు తీర్చి జనగామను బాగుపడుతుందని ప్రజలు ఆశపడ్డారన్నారు. కానీ అదేం జరగలేదన్నారు. సుందరీకరణ పనులు నాసిరకంతో పనిచేసిన ఉన్నత అధికారులు, చైర్మన్ పట్టించుకోకుండా ఉన్నారన్నారు.నేటి వరకు కూడా పూర్తి కాలేదన్నారు. సుందరీకరణ పనులు గత మేడారం జాతర సందర్భంగా జనగామ పట్టణ సుందరీకరణ పనులు ప్రారంభమైతే మళ్లీ జాతర రెండుసార్లు అయిపోయిన పనులు పూర్తి కాకపోవడం సిగ్గుచేటన్నారు. పూర్తికాక నాసిరకం పనులు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక జనగామ జిల్లా కలెక్టర్ పట్టించుకోని మున్సిపల్ కమిషనర్, జనగామ టిపిఓను నియమించాలని డిమాండ్ చేశారు. టిపిఓ కోసం జనగామ మున్సిపాలిటీ చుట్టూ ప్రదర్శనలు ప్రజలు చేస్తున్నారు. తక్షణమే ప్రజా సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఇండ్ల కోసం అప్లై చేసుకున్న ప్రజలను, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలను ఐక్యం చేసి మున్సిపల్ ముందు పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్,జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, బొట్ల శ్రీనివాస్, పందిళ్ల కళ్యాణి, పల్లెర్ల లలిత, కళ్యాణం లింగం, బోట్ల శ్రావణ్, మంగ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బిషప్ తుంబబాల హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలు



నవతెలంగాణ-జనగామ

మండల కేంద్రంలోని బిషప్ తుంబబాల హైస్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రీస్తు జననం, క్రిస్మస్ ప్రాముఖ్యతను తమ ఆటలతో తోటి విద్యార్థులను అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ తాటికొండ జోసెఫ్ క్రీస్తు జననం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ముట్టడి విజయవంతం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ బిక్షం



నవతెలంగాణ-జనగామ

జనవరి 12న ఢిల్లీలో జరగనున్న ఛలో పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మబిక్షం పిలుపు నిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఎబివి జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మ భిక్షం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అందరికీ ఉచిత విద్య ఉపాధిని కల్పించాలని ఎస్ఎఫ్ఐ, ఇతర 16 లౌకిక విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ ప్రజలందరికీ ఉచిత విద్య ఉపాధి కల్పనకై ఛలో పార్లమెంట్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఇంతవరకు గడచిన పది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత తక్కువగా నిధులు కేటాయిస్తుందని ఆరోపించారు.నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా విద్యారంగానికి అత్యంత ఎక్కువగా నిధులు కేటాయించాలని, అలాగే ఈ సంవత్సర బడ్జెట్లో కనీసం 20 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం దేశ విద్య రంగానికి అత్యంత ప్రమాదకరమన్నారు. నూతన జాతీయ విద్యా విధానం గనుక అమలయితే చదువుకోవడం కాకుండా చదువు కొనుక్కోవడమే జరుగుతుందని ఆరోపించారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలకు దురాక్రమణలకు దోపిడీకి వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు గళం ఎత్తుతున్నాయన్నారు. వాటిని అణచివేయడానికి కేంద్ర ప్రభుత్వం యుజిసి ద్వారా ప్రజాస్వామికమైన సర్క్యులర్‌లను రిలీజ్ చేస్తూ నిరసన తెలుపుతున్న విద్యార్థుల పైన, విద్యార్థి సంఘాలపైన ఫైన్లు వేస్తూ దుర్మార్గమైన దుస్థితికి విశ్వవిద్యాలయాల స్థాయిని దిగదారుస్తున్నాయని ఆరోపించారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఫాసిస్టు నియంత్రతో పాలన మానుకోవాలని హెచ్చరించారు. ఎపార్లమెంట్ మార్చ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, కమిటీ సభ్యులు సాయి రామ్, కార్తీక్, పవన్, చరణ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ్యం విశ్వాసం కాదు... జీవిత విధానం

- సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

క్రైస్తవ్యం మానవ జీవితానికి సరైన విధానం నేర్పుతుందని, క్రైస్తవ్యం విశ్వాసం కాదు, జీవిత విధానమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో క్రిస్మస్ ఈవ్, మినీ క్రిస్మస్ వేడుకలను ఆర్డిఓ రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ పండుగకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం పాల్గొని మాట్లాడుతూ దైవ సేవకులు ప్రతీ చర్చిలో మహిళలకు వారి కుటుంబాల్లో పురుషులకు మద్యం మాన్పించే విధంగా, బడీడు పిల్లల్ని చదువుకునే దిశగా బోధన పద్ధతులు ఉండాలని విజ్ఞప్తి చేశారు. గడిచిన పదేళ్లలో మత కల్లోలాలు, కొట్లాటలు లేవన్నారు. శాంతియుత వాతావరణం ఉంటదో, ఎక్కడైతే సుస్థిర పాలన ఉంటుంది ఆరాష్ట్రం అభివృద్ధిలో నడుస్తుందన్నారు. గత ప్రభుత్వం వేసిన పునాదిని కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అదే ఒరవడిని కొనసాగించాలని, మత కొట్లాటలు లేని ఒక తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండే విధంగా ప్రయత్నాలు ఉండాలని కోరారు.ప్రశాంత వాతావరణంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ సభ్యులు మారపాక రవి, ఎంపిపి కందుక రేఖ, మేకల వరలక్ష్మి నరేందర్, జెడ్పిటిసిలు బొల్లం అజయ్, బేబీ శ్రీను, ఎంపిటిసీలు బూర్ల లతాశంకర్, గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, పిఎసిఎస్ చైర్మన్ కర్నాకర్ రావు, పాస్టర్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు ఆదర్శణీయం

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-జనగామ

క్రీస్తుబోధనలు ఆదర్శనీయమని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణ సమీపంలోని వడ్లకొండ రోడ్డులోని ఎస్స్టార్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో కలిసి క్రిస్మస్ కేకును కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పేద క్రైస్తవులు పండుగ వాతావరణంలో క్రిస్మస్ జరుపుకోవాలని ప్రభుత్వం తరపున కానుకలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. క్రైస్తవ కమిటీల ఆధ్వర్యంలో విందు భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. క్రైస్తవులందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బల్దే సిద్ది లింగం,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్, డిఎఓ వినోద్ కుమార్, జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, డిపిఓ రంగాచారి, జనగామ స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, క్రైస్తవ సంఘాల పాస్టర్స్, ప్రజాప్రతినిధులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పిఎసి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య ఉప కేంద్రం నివాస భవనాలకు భూమిపూజ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మండల వైద్యాధికారి మండల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించేందుకు నివాస భవనం కోసం రూ.15.75 లక్షలు, తాడిచెర్ల ఆరోగ్య ఉప కేంద్రము-1 నిర్మాణం కోసం రూ.15.75 లక్షల ఎస్ఎస్ఎం నిధులతో నిర్మాణ పనుల కోసం శనివారం మండల ఎంపీపీ, ఆరోగ్య కేంద్రం చైర్మన్ చింతలపల్లి మల్హర్ రావు, సర్పంచ్ సుంకరి సత్తయ్య భూమిపూజ నిర్వహించారు. ఈసం దర్భంగా ఎంపీపీ మాట్లాడారు. నిర్మాణ పనులు చేపట్టే గుత్తేదారు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటి స్తూ త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నిధులు మంజూరు చేసిన మంథని ఎమ్మెల్యే, మం త్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి అయిత కోమల, సింగల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతిరావు, ఎంపిటిసి రావుల కల్పన, మొగిలి, వైద్యాధికారి రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడారం జాతర భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ సమీక్ష

నవతెలంగాణ-ములుగు



ఫిబ్రవరిలో జరగనున్న మేడారం జాతర భద్రత ఏర్పాట్లపై శనివారం మేడారంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం జిల్లా లోని పోలీస్ అధికారులచే శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ముఖ్యంగా జాతరకు విచ్చేయు భక్తుల భద్రత ఏర్పాట్లపై ప్రధానంగా చర్చించారు. జాతరకు వచ్చు భక్తుల యొక్క రద్దీని క్రమబద్ధంగా నిర్వహించుటకు రోడ్ల సౌకర్యం, చెక్ పోస్టుల ఏర్పాటు, భారీ గేట్ల ఏర్పాటు, విఐపి, వివిఐపీల యొక్క భద్రత నిర్వహణ, రోప్‌పార్టీ నిర్వ హణ మీడియా ప్రతినిధుల వెసులుబాట్లు పరిమితులు, ఇతర బందోబస్తు అంశాలపై జిల్లా ఎస్పీ ప్రధానంగా చర్చించారు. ఈకార్యక్రమంలో ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదానందం, డిఎస్పి సుభాష్ బాబు, డిఎస్పి రవీందర్, సిఐ రాజు, సిఐ రంజిత్ కుమార్, సిఐ శంకర్, సిఐ కిరణ్, సిఐ రోహిత్, ఆర్ఐ అడ్మిన్ సతీష్, ఆర్ఐ ఎంటీఓ సంతోష్, జిల్లా ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు పాల్గొన్నారు.



దేవుడి గుడి పై రాజకీయం చేయడం సరికాదు: మాజీ ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రజల కోసం, లోక కళ్యాణార్థం నిర్మించిన వెంకటేశ్వర స్వామి ఆలయంపై రాజకీయం చేయడం సరికాదని రాత్రికి రాత్రి నిర్మించిన గుడి కాదని నేను నోటీసులు ఇచ్చినా అధికారులే నాడు శంకుస్థాపనతోపాటు పూజలో పాల్గొన్నారని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ఆలయం రాత్రికి రాత్రి నిర్మించింది కాదని జిల్లా కలెక్టర్‌తో పాటు అధికారులు, ప్రజా ప్రతినిధుల మధ్య శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అందరు సహకారంతోనే గుడి నిర్మాణం పూర్తయిందని తెలిపారు. నాడు ఎంతో కనులపండుగగా నిర్మించిన ఆలయ ప్రతిష్టలో ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, అధికారులు, మంత్రులు, భక్తులు పాల్గొనడం జరిగిందన్నారు. ఆలయం పక్కనే అర్చ కులకు, సూపర్‌వైజర్లకు, వంట మనుషుల కోసం దేవుని సామాగ్రి భద్ర పరచడం కోసం, భక్తులు విశ్రాంతి తీసుకోవడం కోసం గదులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. ఇప్పుడు గుడి పనులను ఆపడం, నోటీసులు ఇవ్వడం రాజకీయ కుట్రలో భాగమే అన్నారు. దేవుడిపై రాజకీయం చేయడం మీ విజ్ఞతకే వదిలి వేస్తామన్నారు. అధికారులు కూడా ఎటువంటి సమాచారం లేకుండా అక్రమ కట్టడాలు అనడం నోటీసులు ఇవ్వడం చాలా బాధాకరమన్నారు. ఇచ్చిన నోటీసలకు తప్పకుండా సమాధానం ఇస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్.వెంకటరాణి, సిద్దు, కౌన్సిలర్లు జక్కం రవికుమార్, ఆకుదారి మమత, నూనె రాజు, మొగుళ్లపల్లి జెడ్పిటిసి జోరుక సదయ, బీఆర్ఎస్ నాయకులు అల్లూరి కుమార్, నాగుల దేవేందర్ రెడ్డి, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు, కార్మిక నాయకుల సంఘటితమే సంస్థ అభివృద్ధి

ఆవిర్భావ వేడుకలలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కోల్ బెల్ట్:



దినదినాభివృద్ధి చెందుతున్న సిరుల మాగాణి సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు నిరంతరం సంఘటితంగా పనిచేయడం వల్ల సంస్థ అభివృద్ధి చెందిందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన సింగరేణి 134వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకుముందు సేవా అధ్యక్షురాలు మాధవి శ్రీనివాసరావు తో ఉదయం జిఎం కార్యాలయంలో సింగరేణి పతాకావిష్కరణ గావించి, స్టేడియంలోని స్టాల్స్ ను రిబ్బన్, కేక్ కట్ చేసి ప్రారంభించారు. సాయంత్రం జరిగిన వేడుకలలో మాట్లాడుతూ సుమారు 135 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన ప్రభుత్వ రంగ సింగరేణి సంస్థ కార్మిక ప్రయోజనాలు కాపాడడమే కాకుండా, దీపావళి బోనస్, లాభాల్లో వాటా కూడా చెల్లిస్తున్న ఏకైక సంస్థని అన్నారు.135 సంవత్సరాల ప్రస్థానంలో బొగ్గు ఉత్పత్తే కాకుండా విద్యుత్ ఉత్పత్తికి పునాదులు వేసి జైపూర్ ప్లాంట్లో 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి, సోలార్ ద్వారా 500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు రూపొందించిన సంగతి వివరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో సింగరేణి పాఠశాల విద్యార్థులతో పాటు, జిల్లా కేంద్రంలోని ఇతర పాఠశాలల విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన వారికి జిఎం చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.జ్యోతి ఏజీఎం (ఐఈడి), టి.వెంకట రామిరెడ్డి పిఓ కేటికే ఓ సి -2, అజ్మీర తుకారం డిజిఎం (పర్సనల్), ఎస్. కవీంద్ర డిజిఎం (క్వాలిటీ), వి.రవి కుమార్ డీజీఎం (సివిల్), రామకృష్ణ రెడ్డి డీజీఎం (ఈఅండ్ ఎం) ఎస్టేట్ మేనేజర్ కుమారస్వామి, సిజె సురేఖ ఫైనాన్స్ మేనేజర్, డివైపిఎం లు జి .రాజు, కె.క్రాంతి కుమార్, బి.శ్యాం ప్రసాద్, రవి కుమార్ సీనియర్ సెక్యూరిటీ అధికారి, ఇతర అధికారులు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్, సింగరేణి సేవా సమితి సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

నేటి స్టాండింగ్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయండి

నవతెలంగాణ-కోల్ బెల్ట్

తెలంగాణ రాష్ట్ర నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలు వాటి పరిష్కార మార్గాలను చర్చించేందుకు శనివారం జరిగే టీఎన్జీవో ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బూరుగు రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జయశంకర్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్ లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ రావు , జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్ర ఐఏఎస్ హాజరవుతారని, అతిధులుగా టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మరం జగదీశ్వర్ , సహ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారయణగౌడ్, కోశాధికారి రామినేని శ్రీనివాసరావు, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, కేంద్ర సంఘ ప్రతినిధులు పాల్గొంటారని రవి తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిల్ సమావేశంతో పాటు నూతనంగా భూపాలపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికైన గండ్ర సత్యానారాయణ రావుకి సన్మానం, టిఎన్జీవోల జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం, క్రిస్టమస్ వేడుకలు నిర్వహించబడునని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని కమిటీల సభ్యులు, టిఎన్జీవో ప్రాథమిక సభ్యులందరూ పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

మహిళా సాధికారతను పెంపొందించాలి

నవతెలంగాణ-రేగొండ

గ్రామాలలోని మహిళల్లో సాధికారితను పెంపొందించుకోవాలని నాక్ డైరెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శనివారం రేగొండ గోరుకొత్తపల్లి మండలాలలోని వెంకటేశ్వర్లపల్లి, నారాయణపూర్ గ్రామంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ, జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సహకారంతో నిర్వహిస్తున్నటువంటి మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాక్ ఏడిఏ అశోక్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మహిళల్లో సాధికారితను పెంపొందించాలి. మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీయడం కొరకై నైపుణ్యత శిక్షణ కార్యక్రమాలు అమలు చేయడం వల్ల మహిళలను ముందంజలో రానీయాలన్నారు. దీనికిగాను జాతీయ అకాడమీ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో 90 రోజుల శిక్షణ కార్యక్రమం తో పాటు నైపుణ్యత శిక్షణ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కుట్టుమిషన్ శిక్షణ అందించి ప్రతిభవంతులుగా తీర్చిదిద్దడం కొరకై ఈన్యాక్ సంస్థ ఎల్లవేళలా తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఉపాధ్యాయురాలు సబిత, వెంకటేశ్వర్ల పల్లి గ్రామ సర్పంచ్ చిగురుమామిడి రజిత- రాజు, నారాయణపూర్ గ్రామ సర్పంచ్ గైకోటి సునీత - రవీందర్, ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం రేగొండ పియు మేనేజర్ బత్తిని శ్రీనివాస్, అసోసియేట్ పియు మేనేజర్ అక్కల రమేష్, న్యాక్ ట్రైనర్ ఏ.రమేష్, రాజకుమారి క్షేత్ర సిబ్బంది, తోటకూరి సుజాత, లాంసాని రమాదేవి, గజ్జెల దీప, ఎండి చాంద్ పాషా తదితరులు మహిళలు పాల్గొన్నారు

మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలి



రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి వినతి పత్రం అందజేసిన మంత్రి సీతక్క



సీతక్క సేవలను గుర్తించి చీరను బహుకరించిన రాష్ట్రపతి

నవతెలంగాణ-ములుగు

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ సీతక్క శనివారం మర్యాదపూర్వకంగా కలిసి మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా వచ్చేలా చూడాలని కోరారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారం గ్రామంలో జరుగు సమ్మక్క- సారలమ్మ తల్లుల గిరిజన జాతర ఆసియా ఖండంలోనే జరిగే అతిపెద్ద గిరిజన జాతర అని, అట్టి గిరిజన జాతరకు దేశం నలుమూలల నుండి కోటిన్నరకు పైగా భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటారని, అలాంటి గిరిజన జాతర అయిన మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలని మంత్రి సీతక్క వినతి పత్రం అందించారు. అలాగే సమ్మక్క-సారలమ్మ తల్లుల ప్రతిమను రాష్ట్రపతికి అందించారు. ఈక్రమంలో కరోనా సమయంలో సీతక్క సేవలకు గుర్తుగా రాష్ట్రపతి సీతక్కకి చీరను బహుకరించారు. దీంతో రాష్ట్రపతి చేతుల మీదుగా చీరను బహుమానంగా అందుకొని సీతక్క అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకొని తనదైన రీతిలో గుర్తింపు దక్కించుకున్న సీతక్క రాష్ట్రపతి చేతుల మీదుగా చీర బహుమానంగా పొందడం ములుగు జిల్లా ప్రజలను మురిసిపోయేలా చేసింది. ఈ కార్యక్రమంలో సీతక్క వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఎంపీలను సస్పెన్షన్ చేయడం అప్రజాస్వామికం: మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణ- మల్హర్‌రావు



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇండియా కూటమి ఎంపీలను సస్పెన్షన్ చేయడం అప్రజాస్వామికమని, బిజెపి నియంతృత్వ ధోరణిలా వ్యవహరిస్తోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఎంపిలను సస్పెన్షన్ చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల హాజరై మాట్లాడారు బీజేపీ నియంత్రృత్వ ధోరణి వ్యవహరిస్తుందన్నారు. పార్లమెంట్‌పై దాడి జరిగితే సమాధానం లేదన్నారు. పార్లమెంట్‌కె భద్రత ఇచ్చే పరిస్థితి లేని ఎన్డీయే దేశానికి భద్రత ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా చట్టాలు తెస్తున్నారని ఆరోపించారు. ఎంపీల గొంతు నొక్కుతూ సభ నుంచి సస్పెండ్ చేయడాన్ని బీజేపీ ప్రభుత్వాన్ని ఉంచాలా లేదా అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశత్వంతో ధర్నా చౌక్‌ని తీసేసిందని, హైకోర్టు ధర్నా చౌక్ కి అనుమతి ఇచ్చిందన్నారు. ప్రజలంతా నిరంకుశత్వప్రభుత్వాన్ని తొలగించారని, త్వరలో రాబోయే లోకసభ ఎన్నికల్లో బిజెపికి తప్పకుండా ప్రజలు బుద్ధి చెప్పుతారని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి మండలంలోని ఆజంనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ రైతు కూడా తన పంటని కనీసం మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా దళారులను మధ్యవర్తుల సమయం లేకుండా రైతు భరోసా కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు. రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల రూరల్ అధ్యక్షుడు రామచంద్రయ్య, గ్రామ సర్పంచ్ రాజమ్మ, ఎంపీటీసీ సునీత, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచ్ తోట సంతోష్, మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట రంజిత్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, భామండ్లపల్లి అశోక్ , ఆలోతు, రాకేష్, శరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

గణపురం:

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సత్యనారాయణరావు సూచించారు. ప్రతి వరి సాగు చేసే రైతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లని అరుణా తిరుపతిరావు. వైస్ ఎంపీపీ అశోక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేపాక రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సమ్మయ్య నాయక్, ఉప సర్పంచ్ తోట వెంకన్న, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య మాజీ వైస్ ఎంపీపీ ఎస్ వెంకటేశ్వర స్వామి, మాజీ సర్పంచ్‌లు చుక్క రవి పంబ సదయ్య, మండల మహిళా అధ్యక్షురాలు వరణకుమారి, యూత్ నాయకులు పబ్బ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలకు సుపరిపాలన అందిస్తాం: ఎమ్మెల్యే జీఎస్ఆర్





క్రీస్తు బోధనలు పాటించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా

జిల్లా కేంద్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి

సర్వ మానవాళికి ప్రేమను పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని ఆయన ఆశీస్సులతో ప్రజలకు సుపరిపాలన అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ లోని కల్వరి చర్చిలో నిర్వహించిన భూపాలపల్లి నియోజకవర్గ స్థాయి క్రిస్మస్ వేడుకలలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాటా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రతి నియోజక వర్గానికి రూ.2లక్షలు, వెయ్యి గిఫ్ట్ ప్యాక్ లను కేటాయించడం జరిగిందని, భూపాలపల్లి నియోజక వర్గంలో అదనంగా మరో వెయ్యి గిఫ్ట్ ప్యాక్ లను అందిస్తామన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలకు సుభిక్ష పాలన అందిస్తామన్నారు.అనంతరం కలెక్టర్ భవేశ్‌మిశ్రా మాట్లాడుతూ మానవాళి క్రీస్తు బోధనలైన శాంతి , ప్రేమ మార్గాలను పాటిస్తూ ప్రశాంతంగా జీవనం సాగించాలన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్రైస్తవులకు లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గిఫ్ట్ ప్యాక్ లను పంపిణీ చేశారు.అనంతరం పాస్టర్లతో,క్రైస్తవ మతస్తులతో కలిసి విందు భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, క్రిస్మస్ సెలబ్రేషన్ కమిటీ అధ్యక్షుడు పాస్టర్ సంపత్ రావు, ఉపాధ్యక్షుడు రాజవీరు, సెక్రెటరీ జాన్ రమేష్, జాయింట్ సెక్రెటరీ రవీందర్, ట్రెజరర్ రాజ్ కుమార్, ఉప ట్రెజరర్ సదానందం, సెంబర్ డేవిడ్ రాజ్, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శైలజ, జిల్లా పంచాయితీ అధికారి ఆశలత, సిపిఓ సామ్యూల్, మున్సిపల్ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, కో ఆప్షన్ సభ్యురాలు నేరవట్ల కమల, ప్రజా ప్రతినిధులు, పాస్టర్లు, క్రైస్తవ మతస్థులు తదితరులు పాల్గొన్నారు.

గణపురం:

క్రిస్మస్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు శనివారం మండల కేంద్రంలోని సీయోను ప్రార్ధన మందిరం పాస్టర్ సంపత్ రావు సరస్వతి పాస్టర్ రోణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈశ్వర్ అల్లా ఏసు సర్వమత సమ్మేళనం అంతా ఒకటే దేవుడన్నారు చర్చిల అభివద్ధికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ వైస్ ఎంపీపీ, విడిది నేని అశోక్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, సీనియర్ నాయకులు దూడపాక దుర్గయ్య, రేగురి లక్ష్మారెడ్డి, మామిడీ నరసింహస్వామి, గుజ్జ గంగాధర్ రావు, బూర రాజగోపాల, వార్డు మెంబర్లు గంధం ఓధాకర్, మామిళ్ళ మల్లేష్, రాజేష్, దుగ్యాల వాణి, జానీ. బాల్య కుమార్, దావీద్. తూర్పాటి శంకర్, చింతంచెర్ల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద నివారణ చర్యలను చేపట్టండి

కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఎన్‌హెచ్ఆర్‌సీ విజ్ఞప్తి

నవతెలంగాణ-ములుగు



జాతీయ మానవ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవేపై ఉన్న యూటర్న్ వద్ద జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని కోరుతూ శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే 163పై తరచూ ప్రమాదాలు జరుగుతూ తరచూ ప్రాణం నష్టం జరుగుతున్నది దీనిపైన జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్‌హెచ్ఆర్ సి రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లూరి మహేందర్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన పిమ్మట నేషనల్ హైవే 163పై ములుగు జిల్లా కేంద్రంలో యూటర్న్ ఉన్నచోట తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి కారణం నేషనల్ హైవే డివైడర్ మధ్యలో పెద్ద చెట్లు ఉండడం, ఫోటో ఫ్లెక్సీలు యూటర్న్ కు అడ్డుగా ఉండడం ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకపోవడం వలన ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని, ఈప్రమాదాలను నివారించడానికి ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి శనివారం మెమోరండం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ కూడా ఈ విషయంపై సానుకూలంగా స్పందించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎన్‌హెచ్ఆర్‌సీ నేతలు తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటి ఎన్ హెచ్ఆర్ సి రాష్ట్ర ఈసీ మెంబర్ చల్లూరి మహేందర్, జిల్లా అధ్యక్షులు పాల్తీయ రాజశేఖర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మాస్క్ గురించి విస్తృత ప్రచారం చేయాలి

వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియాన

నవతెలంగాణ-ములుగు

వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాస్క్ గురించి విస్తృత ప్రచారం చేయాలని ఎవరైనా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కోవిడ్ టెస్టులు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియాన ఆదేశించారు.గత కొన్ని రోజులుగా దేశంలో వివిధ రాష్ట్రాలలో కోవిడ్ కేసులు మరల తిరిగి పునరావృతం అవుతున్నందున తెలంగాణ రాష్ట్రంలో కూడా గత రెండు రోజుల నుండి ఆరు కేసులు నమోదు అయినందువల్ల హెల్త్ సెక్రటరీ క్రిస్టియనా, హెల్త్ కమిషనర్ కర్ణన్, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్, వీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ లతో కలిసి రాష్ట్రంలో గల కాలేజీ ప్రిన్సిపల్స్ కి, డిఎం హెచ్ఓ లకు, ఆసుపత్రి సూపరిండెంట్స్ కు కోవిడ్ ప్రీపెయిడ్ నెస్ కొరకు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో డిఎంహెచ్వోలు మాస్క్ గురించి విస్తత ప్రచారం చేయడమే కాకుండా, ఎవరైనా శ్వాసకోశ సంబంధిత వ్యాధులు తో బాధపడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గాని ఆసుపత్రుల్లో గాని వచ్చినట్లయితే కోవిడ్ టెస్ట్ లు చేయాల్సిందిగా, అందులో ఎవరికైనా పాజిటివ్ వస్తే బ్లడ్ జీనం సీక్వెన్స్ కొరకు హైదరాబాద్‌కు పంపియాల్సిందిగా సూచించారు. సమీక్షకు ముందే జిల్లాలో గల హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో పని చేస్తున్న, అన్ని సబ్ సెంటర్లలో గల ఏఎన్ఎంలకు వారి వారి పరిధిలో గల పాఠశాలలో విద్యార్థినులకు విద్యార్థులకు కోవిడ్ ప్రోటోకాల్ గురించి అవగాహన కల్పించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం ములుగులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ క్రాంతి కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్, ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలను అర్హులందరికీ వర్తింప చేయాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ అర్హులందరికీ పథకాల వర్తింపజేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రిలక్ష్మీ నరసింహ రావు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం ఆయన నివాసంలో విలేకరులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ హోరాహోరీగా జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సీతక్క గెలుపొందడం పై ఆమెకు అభినందనలు తెలిపారు. సీతక్కకు ముఖ్యమైన పదవీ బాధ్యతలు చేపట్టడం సంతోషకరమన్నారు. టిఆర్ఎస్ గెలుపు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు ములుగు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఎనలేని కృషి చేశారన్నారు. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. నాయకులకు కార్యకర్తలకు ఎప్పటికీ పార్టీ అండగా ఉంటుందని వారు ధైర్యంగా ఉండాలన్నారు. ముఖ్యంగా ములుగు నియోజకవర్గం లోని ఏజెన్సీ ప్రాంతాలు మారుమూల గ్రామాల్లో అనేక సమస్యలు ఉన్నాయని మంత్రి సీతక్కవాటిపై దృష్టి పెట్టాలన్నారు. . రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని ఇచ్చిన హామీ మేరకు రూ.రెండు లక్షల రుణమాఫీని ప్రకటించాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సునీల్‌కుమార్ ఎంపీపీ అంతటి విజయ, జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి, సీనియర్ నాయకులు గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి, ఈసం రామ్మూర్తి, కాజా పాషా, లోటపేటల రాజేష్, లక్ష్మణ్ మాదారి రామయ్య, కూనూరు మహేష్, తాడూరి రఘు, కాళ్ల రామకృష్ణ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ఇనుప నల్లాలు చోరీ

వెయ్యి ఇండ్లలో పెట్టిన నల్లాలు మాయం

నవతెలంగాణ-గణపురం



గణపురం మండల కేంద్రంలోని మిషన్ భగీరథ నీటి కోసం ఇళ్లల్లో పెట్టిన ఇనుప నల్లా లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుపోయారు. 20 రోజుల నుండి ఆగుర్తు తెలియని వ్యక్తులు ఒక్కొక్క వీధిని ఎంచుకొని ఇంట్లో పెట్టిన ఇనుప నల్లాలను ఎత్తుకెళ్లారు. దాదాపు 1000 ఇండ్లలో ఇంటింటికి మిషన్ భగీరథ నీటి కోసం పైపును చాచి దానికి ఇనప నల్లాలను ఫిట్ చేశారు. ఫిట్ చేసిన వారంలోపే గుర్తుతెలియని వ్యక్తులు ఇద్దరు వచ్చి ఇంటింటికి తిరుగుతూ పెద్ద నల్లాలు ఫిట్ చేస్తామని చెప్పుతూ కొత్తపల్లి. ప్రధాన రహదారి. గుడివాడ పాత బజార్ ఎర్రమ్మ గడ్డ తదితర వీధులలో పెట్టిన మిషన్ భగీరథ ఇనుప నల్లలను తీసుకువెళ్లారు ఒక్కొక్క నల్ల విలువ రూ.250 నుండి రూ.300 వరకు ఉంటుందని తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు ప్రజలకు మంచినీటిని అందించేందుకు ఇంటింటికి నల్లాలను ఏర్పాటు చేసి గ్రామపంచాయతీకి అప్పగించారు. అయితే వారం రోజులుగా ఇద్దరు వ్యక్తులు మధ్యాహ్నం పూట వీధుల వెంబడి తిరుగుతూ పెట్టిన నల్లాలను తీసుకువెళ్లారు, దాదాపు రూ.రెండున్నర లక్షల విలువ ఉంటుందని తెలిసింది.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం

మిషన్ భగీరథ నీటి కోసం ఇంటి ఆవరణలో పెట్టిన ఇనుప నల్లాలు మాయం అయ్యే విషయం తమ దృష్టికి వచ్చిందని పంచాయతీ కార్యదర్శి విజేందర్ అన్నారు. కొత్తపల్లి గ్రామం తదితర వీధుల్లో మధ్యాహ్నం పూట ఇద్దరు వ్యక్తులు తీసుకుపోయే విషయం కొందరు ఫోన్లు చేసి చెప్పడం వల్ల అక్కడికి వెళ్లి చూసేసరికి వాళ్ళు పారిపోయారన్నారు ఈ విషయంగాపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని కార్యదర్శి తెలిపారు.

మల్లూరు నరసింహ స్వామి సేవలో అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహస్వామి సేవలలో ములుగు అడిషనల్ కలెక్టర్ వేణు గోపాల్ దంపతులు పాల్గొన్నారు. శనివారం ఆలయానికి వచ్చిన వేణుగోపాల్ దంపతులకు ఆలయ రినోవేషన్ కమిటీ చైర్మన్ నూతులకంటి ముకుందం అర్చకులు రాజశేఖర శర్మ, పవనకుమారచార్యులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. శనివారం ప్రత్యేకంగా నిర్వహించే తైలాభిషేక పూజకు పాల్గొన్న వేణుగోపాల్ దంపతుల పేర్లపై అర్చన చేసి వారికి తీర్థ ప్రసా దాలను, స్వామి వారి శేషవస్త్రాలను అందించారు. అనంతరం ఆలయ విశిష్టతను, స్థల పురాణాన్ని వివరించారు.